# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



రిపోర్టర్లు కావలెను

ప్రజా గొంతుక ఛానెల్ లో రెండు తెలుగు రాష్ట్రాలలోని అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు మరియు అన్ని నియోజకవర్గాలకు రిపోర్టర్లు కావలెను.

అనుభవం ఉండి సమస్యల పక్షాన నిలబడే వారికి ప్రాధాన్యత

ప్రజా గొంతుక CONTACT 9948686969 9676333440



తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక :540 (కాంప్లిమెంటరీ కాపీ) పేజీలు : 12 ఆదివారం 19 జనవరి2025

Digital Edition




## గ్రామసభ నిర్ణయమే ఫైనల్

ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణ మంత్రి సీతక్క కీలక ప్రకటన చేశారు. కూలీల బ్యాంకు ఖాతాల్లోకి నేరుగా నగదు బదిలీ చేస్తున్నామని%ొ% కుటుంబంలో ఉండే ఉపాధి హామీ మహిళా కూలీ బ్యాంకు ఖాతాల్లో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా మొత్తాన్ని జమ చేస్తామని ప్రకటించారు.మహిళా పక్షపాతి ప్రభుత్వం.. అందుకే మహిళల ఖాతాల్లోకి నగదు బదిలీ చేస్తున్నామని తెలిపారు. ఇలాంటి పథకాన్ని తీసుకురావడం పేద కుటుంబం నుంచి వచ్చిన నాకు ఎంతో సంతోషం కలిగించిందన్నారు.నేను ప్రాతినిధ్యం వహిస్తున్న పంచాయతీరాజ్ శాఖ చేతుల మీదుగా కూలీలకు ఆర్థిక చేత అందించడం సంతోషంగా ఉందని వివరించారు. చిన్న పొరపాటు జరిగినాన పేదలకు నష్టం వాటిల్లుతుందని%ొ% గ్రామ సభ వేదికగానే అర్హుల గుర్తింపు, లబ్ధిదారుల ఎంపిక జరగాలన్నారు. శాంతియుత వాతావరణంలో గ్రామ సభలు జరిగేలా చర్యలు తీసుకోవాలని వివరించారు. గ్రామసభ నిర్ణయమే ఫైనల్ అని%ొ% గ్రామసభ నిర్ణయాన్ని శిరసావహించి ఇందిరమ్మ ఆత్మీయ భరోసాను అమలు చేయాలని పేర్కొన్నారు. మానవీయ దృక్పథంతో, సామాజిక స్పృహతో అధికారులు వ్యవహరించాలని%ొ% సాంకేతిక కారణాలతో పేదలకు నష్టం వాటిల్ల లేకుండా చూడాలని వివరించారు. పేదలకు లబ్ధి చేకూర్చేలా, ప్రభుత్వ లక్ష్యం నెరవేరేలా అధికారులు పనిచేయాలన్నారు.

## ఎన్టీఆర్ తెలుగు జాతికి మార్గదర్శకుడు..



ప్రజా గొంతుక డెస్క్ నటుడిగా, నాయకుడిగా ఎన్టీఆర్ తనకు తానే సాటి అని సినీ నటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ అన్నారు. దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులు హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ ఘాట్‌లో నివాళులర్పించారు.ఎన్టీఆర్ కుమారులు నందమూరి బాలకృష్ణ, రామకృష్ణ నివాళులర్పించారు. పేద ప్రజల కోసం ఎన్టీఆర్ ఆనాడు తెలుగు దేశం పార్టీని స్థాపించారని, ఎన్టీఆర్‌తోనే తెలుగువారిలో రాజకీయ చైతన్యం వచ్చిందని బాలకృష్ణ అన్నారు. టీడీపీ కంటే ముందు రాజకీయాల మీద నాన్నకు ఆసక్తి ఉండేది కాదని ఆయన చెప్పారు. ఎన్టీఆర్ సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకుని పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేశారని ఉద్ఘాటించారు. ఎన్టీఆర్ ముందు.. ఆ తర్వాత అనే విధంగా తెలుగు రాజకీయాలు ఉన్నాయని నందమూరి బాలకృష్ణ చెప్పారు. ప్రజల వద్దకే పాలన తీసుకురావడానికి దివంగత ఎన్టీఆర్ ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చారని, ఇప్పటికీ ఎన్టీఆర్ పథకాలే ప్రస్తుత ప్రభుత్వాలు అమలు చేస్తున్నాయని బాలకృష్ణ అన్నారు. ఎన్టీఆర్ తెలుగు జాతికి మార్గదర్శకమన్న బాలకృష్ణ, నటనకు ఆయన నిర్వచమని, నవరసాలకు అలంకారమని కొనియాడారు.

## మెట్రో రైలులో గుండె తరలింపు



ప్రజా గొంతుక డెస్క్ సిటీలో ట్రాఫిక్ సంగతి గురించి కొత్తగా ఇంట్రడక్షన్ అవసరం లేదు. ఎమర్జెన్సీ టైమ్‌లో వేగంగా వెళ్లేందుకు అసలు వీలు కూడా ఉండదు. ఈ నేపథ్యంలోనే ఓ వ్యక్తి ప్రాణాలు కాపాడేందుకు వైద్యులు హైదరాబాద్ మెట్రోను ఆశ్రయించారు.ఎల్బీనగర్‌లోని కామినేని హాస్పిటల్ నుంచి లక్డీకాపూల్‌లోని ఓ హాస్పిటల్‌కు గుండెను మెట్రోలో తరలించారు. ట్రాఫిక్ దృష్ట్యా గుండె తరలింపునకు హాస్పిటల్ వైద్యులు హైదరాబాద్ మెట్రోను ఎంపిక చేసుకున్నారు. ఈ మేరకు మెట్రో అధికారులతో సంప్రదింపులు జరిపారు. మెట్రో సిబ్బంది కూడా ముందుకు రావడంతో మెట్రో రైలులో గుండెను తరలించారు.దీంతో మెట్రో రైలు గ్రీన్ ఛానెల్ ఏర్పాటు చేశారు. శుక్రవారం రాత్రి 9.30 గంటలకు హైదరాబాద్ మెట్రో రైలు గ్రీన్ కారిడార్ ద్వారా ఎల్బీనగర్ కామినేని హాస్పిటల్ నుంచి లక్డీకాపూల్ గ్లోబల్ హాస్పిటల్‌కు దాత గుండెను సురక్షితంగా వేగంగా తరలించారు. హైదరాబాద్ మెట్రో రైలు అధికారులు, వైద్య నిపుణులు, ఆస్పత్రి సిబ్బందుల సమన్వయంతో గుండె తరలింపు ప్రక్రియ సక్సెస్ అయింది.ఓ నిండు ప్రాణాన్ని కాపాడటం కోసం మెట్రో సిబ్బంది, వైద్య సిబంబంది కలిసి ప్రతి చోట సమర్థతతో పని చేశారు. అనుకున్న సమయంలో గుండెను గమ్యస్థానం చేరడంతో.. గుండె మార్పిడికి సంబంధించిన ప్రక్రియలన్నింటినీ వైద్యుల పర్యవేక్షణలో విజయవంతంగా నిర్వహించారు. దీంతో మెట్రో సిబ్బంది, డాక్టర్లపై సోషల్ మీడియాలో అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.

## అద్దె ఇళ్లల్లో నివసించే వారికిఉచితవిద్యుత్,నీరు..



ప్రజా గొంతుక డెస్క్ అసెంబ్లీ ఎన్నికల సమరం హోరాహెత్తుతోంది. త్రిముఖ పోటీ ఆసక్తి పెంచుతోంది. ఎన్నికల హామీల్లో మూడు ప్రధాన పార్టీలు పోటీ పడుతున్నాయి. గెలుపును ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న పార్టీల అధినేతలు హామీలు గుప్పిస్తున్నారు.అందులో భాగంగా మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ తాజాగా మరో హామీని ప్రకటించారు. తమ పార్టీ మళ్లీ అధికారంలోకి వస్తే దేశ రాజధానిలోని అద్దె ఇళ్లల్లో నివసించే వారికి ఉచిత విద్యుత్, నీరు అందిస్తామని పేర్కొన్నారు. పూర్వాంచల్‌కు చెందిన అనేక మంది కౌలుదారులకు సైతం ఉచిత విద్యుత్, నీటి సౌకర్యాలు అందిస్తామని హామీ ఇచ్చారు. తనకు అద్దెకు ఉండే వారి నుంచి వచ్చిన వినతుల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. తమకు ఉచిత విద్యుత్, నీరు లేవని వారు వాపోతున్నారని..వారికి ఉపశమనం కలిగించేలా తాము అధికారంలోకి వస్తే కొత్త నిర్ణయాలు ఉంటాయని కేజ్రీవాల్ హామీ ఇచ్చారుకాంగ్రెస్ ఇప్పటికే భారీ హామీలు ఇచ్చింది. 300 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ 55 కే గ్యాస్, ఉచిత రేషన్ కిట్లు, నిరుద్యోగ యువతకు రూ 8,500, ప్రతీ నెలా మహిళలకు రూ 2,500 ఆర్థిక సాయం.. రూ 25 లక్షల వరకు ఆరోగ్య భీమా పైన హామీ ఇచ్చింది. తాజాగా బీజేపీ సంకల్ప పత్రా పేరుతో గర్భిణులకు రూ.21వేల ఆర్థిక సాయం, పేద కుటుంబాలకు సబ్సిడీపై రూ.500కే ఎల్పీజీ సిలిండర్లు, మహిళలకు నెలకు రూ.2500 ఆర్థిక సాయం వంటి హామీలు ఇచ్చింది. ఇప్పుడు కేజ్రీవాల్ తన హామీలను ప్రకటించారు.

## తెలంగాణలో టీడీపీని పునర్నిర్మిస్తాం



ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణ వ్యతిరేక టీడీపీ రాష్ట్రంలో పాగా వేసేందుకు పావులు కదుపుతున్నది. పార్టీని పునర్‌నిర్మిస్తామని ఏపీ సీఎం చంద్రబాబు ఇప్పటికే ప్రకటించగా, తాజాగా ఆయన తనయుడు మంత్రి లోకేశ్ కూడా స్పందించారు.తెలంగాణలో తెలుగుదేశం పార్టీని మళ్లీ విస్తరిస్తామని, ఈ దిశగా చర్చలు జరుపుతున్నామన్నారు. త్వరలోనే భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని తెలిపారు. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా హైదరాబాద్ ఎన్టీఆర్ ఘాట్ వద్ద నారా లోకేశ్ నివాళి అర్పంచారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రాష్ట్రంలో 1.60 లక్షల మంది టీడీపీ సభ్యత్వం తీసుకున్నారని, పార్టీపై తెలంగాణ ప్రజలకు ప్రేమ, ఆశ ఉందంటూ వ్యాఖ్యానించారు. ఇక్కడ పార్టీని బలోపేతం చేయడమే తమ లక్ష్యమని చెప్పారు.తెలంగాణలో టీడీపీపై ప్రజలకు ఎంతో ప్రేమ ఉన్నదని, స్వచ్ఛందంగా 1.6 లక్షల మంది సభ్యత్వాలు పొందడమే దానికి ఉదాహరణ అని చెప్పారు. తమకు ఇక్కడ ఒక్క ఎమ్మెల్యే కూడా లేకపోయినా ఇంతమంది సభ్యత్వం తీసుకున్నారని వెల్లడించారు. రాబోయే రోజుల్లో ఇక్కడ కూడా పార్టీ కార్యకలాపాలు ప్రారంభిస్తామన్నారు.

## తెలంగాణలో కొత్త బస్టాండ్ల నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్

ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణలో పలు కొత్త బస్ డిపోలు, బస్ స్టేషన్ల నిర్మాణం, బస్ స్టేషన్ల విస్తరణకు తెలంగాణ ఆర్టీసీ బోర్డు అనుమతి ఇచ్చింది.



# ఆర్టీసీ డ్రైవర్లకు కండక్టర్లకు మెడికల్ టెస్టులు ప్రతినెల నిర్వహించాలి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జాతీయ మానవ హక్కుల సంఘం




ప్రభుత్వాలకు ఆదాయాలు తీసుకొచ్చే వనరులలో రోడ్డు రవాణా శాఖ ఒకటి. అందులో ముఖ్యంగా ఆర్టీసీ వ్యవస్థ అనునిత్యం 24 గంటలు సర్వీసును ఇచ్చే ఒక పెద్ద రవాణా వ్యవస్థ.ఈ ఆర్టీసీ రవాణా వ్యవస్థలో పనిచేసే డ్రైవర్లకు మరియు కండక్టర్లకు ప్రతినెల వారికి మెడికల్ టెస్టు చేసి వారి వ్యక్తిగత మానసిక ఆరోగ్యం గురించి తెలుసుకోవాలి.ఇలాంటి వాటి మీద డిపో మేనేజర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి.ప్రస్తుత పరిస్థితులలో కండక్టర్ల మీద డ్రైవర్ల మీద ఎక్కువ ఒత్తిడి ఉందని ఆర్టీసీ కార్మికులు జాతీయ మానవ హక్కుల సంఘంతో వారి సమస్యలను పంచుకున్నారు.ఒక డ్రైవర్ చేతిలో సుమారు 60 నుంచి 80 మంది ప్రాణాలు ఉంటాయి.అటువంటివారు డ్రైవింగ్ చేసేటప్పుడు వారి ఆరోగ్య స్థితి మెరుగుగా లేకపోతె అది మొత్తం అందరిని ప్రమాదంలోకి నెట్టివేస్తుంది. కావున డిపో మేనేజర్లు డ్రైవర్లకు కండక్టర్లకు కచ్చితంగా వారికి ఉండే డ్యూటీలను ముందే పొందుపరిచి తగ్గ విధంగా వాళ్లకి విశ్రాంతి సమయాలు కూడా కేటాయించాలి.ఆర్టీసీ కి లాభాలు వస్తున్నాయంటే అది కేవలం ప్రయాణికులకు డ్రైవర్ల మీద కండక్టర్ల మీద ఉన్న నమ్మకం మీదనే వాళ్ళు ప్రయాణిస్తున్నారు కావున రాష్ట్రంలోని అన్ని డిపోల్లో మేనేజర్లు వారి ఆర్టీసీ డ్రైవర్లకు కండక్టర్లకు తగిన విశ్రాంతి ఇవ్వాలని అలాగే ప్రతి నెల వారికి ఆరోగ్య పరీక్షలు,మెడికల్ ఫిట్ పరీక్షలు నిర్వహించి వాటి ఫలితాలు ఆధారంగా వారికి వచ్చే నెలలో డ్యూటీలు కేటాయించాలి అని జాతీయ మానవ హక్కుల సంఘం సభ్యులు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బి.వంశీ తేజ,గుజ్జుల వేణుగోపాల్ రెడ్డి, గూగులోత్ బాబు.పోడుతూరి ప్రేమ్ సాయి పాల్గొన్నారు.

# ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు..

ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు ...



తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్య మంత్రి నందమూరి తారకరామారావు వర్ధంతి సందర్భంగా నల్లగొండ టిడిపి నాయకులు ఘనంగా నివాళు లర్పించారు. నల్గొండ పా ర్లమెంట్ తెలుగుదేశం పార్టీ కన్వీ నర్ కసిరెడ్డి శేఖర్ రెడ్డి ఆధ్వ ర్యం లో స్థానిక ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివా ళులర్పించారు. ఈ సందర్భంగా కసిరెడ్డి శేఖర్ రెడ్డి మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల ప్రజల్లో రాజకీయ చైతన్యం తెచ్చి రాజ్యా ధికారంలో భాగస్వాములను చేసిన ఘనత స్వర్గీయ ఎన్టీఆర్ కే దక్కు తుందని ఆయన కొనియాడారు. ఎన్టీఆర్ ఆశయ సాధనకోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని కార్య కర్తలకు పిలుపునిచ్చారు.పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నం దమూరి తారాకరామారావు 29వ వర్ధంతి వేడుకలు తెలుగు దేశం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకోవడం జరిగింది. జిల్లా పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి మరియు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తుమ్మల మధుసూదన్ రెడ్డి, మాజీ నల్గొండ నియోజకవర్గ ఇన్చార్జ్ ఎల్.వి.యాదవ్, నాయ కులు గుండు వెంకటేశ్వర్లు, కూరెళ్ల విజయ్ కుమార్, ఆకునూరి సత్యనారాయణ, తేలు అన్న రవి, జంపాల చంద్రశేఖర్, ఎం.ఏ.రఫిక్, బక్కతోళ్ల ఇస్తారి, కొండేటి దయా కర్, గుత్తా శంకర్ రెడ్డి, గంగాధర్ స్వరాజ్, కంచనపల్లి క్రాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలను మోసం చేస్తున్న రేవంత్ సర్కార్ బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడుసత్యనారాయణ

ప్రజా గొంతుక న్యూస్ నర్సంపేట



నర్సంపేట రూరల్ మండల ముఖ్య నాయకుల సమావేశం నర్సంపేట లోని సిటిజన్ క్లబ్ లో ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ నర్సంపేట రూరల్ మండల పార్టీ అధ్యక్షుడు నామాల సత్యనారాయణ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు రైతు బరోసా ఎకరాకు రూ,15 వేలు ఇస్తాం అని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పుడు ఎకరాకు రూ,12 వేలు ఇస్తాం అని ప్రజలను మోసం చేస్తున్నారని ధ్వజమెత్తారు.ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు రైతు భరోసా ఎకరాకు రూ,15 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చే రైతు బందును అడ్డుకొని అధికారంలోకి వచ్చిన తర్వాత 2023 డిసెంబర్ లో ఇచ్చే రైతు భరోసా రూ,5 వేలు మాత్రమే ఇచ్చరని తెలిపారు.ఆ సీజన్ లో ప్రతి రైతుకు ఎకరాకు రూ.2500/- బాకీ ఉన్నారని ఆరోపించారు.2024 సంవత్సరంలో వానాకాలం అదేవిధంగా ఎండాకాలం రెండు సీజన్లకు రైతు భరోసా ఇవ్వకుండా రైతులకు ఎకరాకు రూ.15000/- బాకీ ఉన్నారని దుయ్యబట్టారు. రైతులకు ఇప్పటి వరకు ఎకరాకు రూ,17500/- రేవంత్ రెడ్డి ప్రభుత్వం బాకీ ఉన్నదని ఆయన విమర్శించారు. ఒక ఎకరా ఉన్న రైతుకు రూ.17500/- ,రెండు ఎకరాల రైతుకు రూ.35000/- వేలు,ఐదు ఎకరాల రైతుకు రూ,87500/-,అదేవిధంగా 10 ఎకరాల రైతుకు రూ.175000/- వేలు బాకీ ఉన్నారని తెలిపారు.ఇట్టి రైతు భరోసా బాకీలను వెంటనే చెల్లించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండు చేశారు.ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ కమిటీ మండల కన్వీనర్ మోతే జై పాల్ రెడ్డి,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఈర్ల నరసింహరములు,మాజీ మండల పార్టీ అధ్యక్షుడు మంచిక నర్సయ్య,కొమల్ల గోపాల్ రెడ్డి,మోతే పద్మనాభ రెడ్డి,మోటూరి రవి,కట్ల సుదర్శన్ రెడ్డి,కోడారి రవి,బండారి రమేష్,అల్లి రవి,మంచిక రాజు,కందుల రాజిరెడ్డి,పెద్ది శ్రీనివాస్ రెడ్డి,భుక్య వీరన్న (మాజీ ఎంపీటీసీ),వల్లల కర్ణాకర్,బీర%శీ% మాధవరెడ్డి,పెండ్యాల మునీందర్,భూక్య వీరన్న(మాజీ సర్పంచ్),కడారి కుమారస్వామి,తాల్లపెల్లి రాంప్రసాద్,ఎండీ చాంద్ పాషా,మంచిక హరీష్,సంగెం శ్రీకాంత్,బుస రాజు తదితరులు ఉన్నారు.



# ఘనంగా స్వర్గీయ నందమూరి తారకరామారావు 29 వ వర్ధంతి

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి)షేక్ షాకీర్: నాగార్జున సాగర్ నియోజక వర్గం: (నిడమనూరు) :జనవరి:18

ఘనంగా స్వర్గీయ నందమూరి తారకరామారావు 29 వ వర్ధంతిసందర్భంగా నిడమనూరు మండల అధ్యక్షులు మంద తిరుపతయ్య ఆధ్వర్యంలో నాగార్జునసాగర్ నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి ముమ్వా అరుణ్ కుమార్ నిడమనూరు మండల కేంద్రము లో ఉన్న నందమూరి తారక రామారావు విగ్రహం వద్ద ముఖ్య అతిథిగా విచ్చేసి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు ఇట్టి కార్యక్రమంలో అనుముల మండల పార్టీ అధ్యక్షులు ఉడ్తూరి నర్సింహారెడ్డి బెజ్జికల్ వెంకన్న కంచర్ల వెంకన్న ఉపేందర్ కట్ట నరసింహారావు సత్తిబాబు యాదయ్య నామాల శ్రీను శేఖర్ బొజ్జా యేసు యల్లయ్య వాసు ముత్యాల రావు మరియు హాలియా మున్సిపాలిటీ టిడిపి మాజి అధ్యక్షులు వేముల రామస్వామి తదితరులు పాల్గొన్నారు



# మహేశ్వరం మండల్ అధ్యక్షునిగా యాదేశ్

యాదేశ్ ని సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన పెద్దపులి నాగారం గ్రామస్తులు
ప్రజా గొంతుక,ప్రతినిధి మహేశ్వరం జనవరి 18 (చిక్కిరి శ్రీకాంత్)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామానికి చెందిన బిజెపి నాయకులు మరియు బీజేవైఎం నాయకులు నూతనంగా మహేశ్వరం మండలం బాధ్యతలు చేపట్టిన యాదేశ్ కి శుభాకాంక్షలు తెలియజేసి సన్మానించడం జరిగింది.... ఈ యొక్క కార్యక్రమంలో కుండే సురేష్, గణపురం మహేందర్, మల్లేష్,రజనీకాంత్,నరేష్ వంశీ, సందీప్, సతీష్, సన్నీ, జస్వంత్, వంశీ, వెంకటాద్రి, అభిషేక్, శ్రీకాంత్, విజయ్, రజనీకాంత్, యొక్క కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

# నందమూరి తారకరామారావు 29 వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి తెలుగువారి ఖ్యాతిని నలుదిశలా వ్యాప్తి చేసిన మహానుభవుడు కీర్తిశేషులు స్వర్గీయ నందమూరి తారకరామారావు 29 వ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ సెంటర్ టిడిపి దిమ్మ వద్ద టీడీపీ జిల్లా నాయకులు రైతు క్లబ్ చైర్మన్ కొత్తపల్లి ఆంజనేయులు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ చిత్రపటానికి ఘన నివాళులు అర్పించి తదనంతరం పేద ప్రజలకు పాలు పళు అందచేయడం జరిగింది ఈ కార్యక్రమంలో టీడీపీ మాజీ మండల అధ్యక్షులు ఏడారి సత్యనారాయణ.మండల నాయకులు ఎడ్ల సత్తిబాబు.రేగల్ల సుధాకర్.రంగు నరసింహమూర్తి.గాదె సుధాకర్.బేత ప్రసాద్.దొర సందీప్. టిడిపి కార్యకర్తలు ఎన్టీఆర్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగోడి ఆత్మాభిమానానికి ప్రతీక "ఎన్టీఆర్"

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

టీడీపీ వ్యవస్థాపకుడు, మాజీ సీఎం నందమూరి తారకరామారావు 29వ వర్ధంతి రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్నారు.తెలుగు రాజకీయాలతోపాటు దేశ రాజకీయాలపైన ఎన్టీఆర్ తనదైన ముద్ర%ఖు% వేశారు.నందమూరి తారక రామారావు సినిమాల్లో ఎవరికీ సాధ్యం కానీ రికార్డులను నెలకొల్పారు.అదే సమయంలో రాజకీయాల్లో అతి తక్కువ సమయంలో పెను సంచలనమే సృష్టించారు. 13 యేళ్ల రాజకీయ జీవితంలో 4 సార్లు సీఎంగా ప్రమాణ స్వీకారం చేశారు. 1983, 1984, 1985 వరుసగా మూడేళ్లు ఆంధ్ర ప్రదేశ్‌గా ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన ఘనత ఎన్టీఆర్‌కు దక్కుతుంది.ఎన్టీఆర్ రావడంతో రాజకీయాల్లో సినీ నటులకు విలువ పెరిగింది. ఆయన కంటే ముందు కొంత మంది నటులు పొలిటికల్ గా రాణించారు. ప్రాంతీయ పార్టీలకు దేశ వ్యాప్తంగా గుర్తింపు తీసుకొచ్చిన ఘనత ఎన్టీఆర్ కే దక్కుతుంది. తెలుగు దేశం పార్టీ అధినేతగా చైతన్య రథంపై ఆయన చేసిన యాత్రసంచలనం సృష్టించింది. అద్వానీ మిగతా నాయకులకు రథయాత్రలకు ఎన్టీఆర్ యాత్ర ప్రేరణగా నిలిచింది. 'సినిమా వాళ్లను చిన్నచూపుతో చూడకండి.ఏదో ఒక రోజు వారు ప్రపంచాన్నే మార్చేయగలరు' అన్న ఆంగ్ల రచయిత బెర్నార్డ్ షా మాటలను నిజం మహనీయుడు ఎన్టీఆర్. నేడు ఎన్టీఆర్ వర్ధంతి.ఈ సందర్భంగాఎన్టీఆర్ ప్రసంగాల్లో తొలి పలుకు అభిమానులు సర్మించుకుంటున్నారు.'తెలుగు జనతకు వందనం.శుభాభివందనం' అనే మాటలు తెలుగోడి సత్తాను జగమంతా చాటిందని గుర్తు చేసుకుంటున్నారు.సినీ పరిశ్రమ నుంచి రాజకీయాల్లోకి వచ్చిన సీనియర్ ఎన్టీఆర్ పరిపాలనలో సమూల మార్పులకు ఆద్యుడు. అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం. తెలుగు నేతలను, తెలుగు వారిని చులకనగా చూస్తున్నారనే కారణంతో తెలుగోడి ఆత్మాభిమానం చాటాలనే లక్ష్యం పెట్టుకున్నారు.



# వ్యాపారస్తులు సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలి

కమిషనర్ పురపాలక సంఘం హాలియా (ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి) షేక్ షాకీర్ :నాగార్జున సాగర్ నియోజక వర్గం: జనవరి:18



నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం హాలియా పట్టణ పరిధిలో గల వ్యాపారస్తులు ప్రస్తుతం వివిధ రకాల సైబర్ క్రైములు జరుగుచున్నవి. అందులో భాగంగా హాలియా పట్టణంలో గల వ్యాపారస్తులకు ట్రేడ్ లైసెన్సు మరియు ఇంటి పన్నులు చెల్లించమని ఫోన్ కాల్స్ వచ్చుచున్నవి కావున వ్యాపారస్తులు సంబంధిత మున్సిపల్ బిల్ కలెక్టర్లకు గాని లేదా మున్సిపల్ కార్యాలయమునకు వచ్చి చెల్లించి రసీదు పొందగలరు ఫోనే పే, కానీ గూగుల్ పే, కానీ ఇతర యాప్ ద్వారా చెల్లించవద్దు

# విద్యార్థులకు స్కూల్ బ్యాగులు పంపిణీ.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, జనవరి 18:



మెదక్ జిల్లా. శివంపేట మండలం,శభాష్ పల్లి గ్రామంలో ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఆకుల జీవన్ సాయి తన సొంత నిధులతో స్కూల్ బ్యాగులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంజీవ్ మాట్లాడుతూ విద్యార్థుల అభ్యసనం కోసం తాను ఎల్లప్పుడూ కృషి చేస్తూనే ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



# మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు మహా ప్రదర్శనను విజయవంతం చేయండి

ప్రజా గొంతుక న్యూస్ స్టేషన్ ఘనపూర్ ప్రతినిధి ప్రసాద్:

ఫిబ్రవరి 7న హైదరాబాద్ లో జరుగు వెయ్యి గొంతులు లక్షల డప్పుల మహా ప్రదర్శనను విజయవంతం చేయడంలో భాగంగా ఈ నెల 20న సన్నాహక డప్పుల ప్రదర్శనకు హనుమకొండ జిల్లాకు విచ్చేస్తున్న మంద కృష్ణ మాదిగ రాకను విజయవంతం చేయడం కోసం ఈరోజు హనుమకొండ జిల్లా వేలేరు మండలం కన్నారం గ్రామంలోడప్పుల ప్రదర్శన ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు హన్మకొండ మనోజ్ మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు శాంతి సాగర్ మాదిగ హాజరై మాట్లాడుతూ 20వ తారీకు జరగబోయే డప్పుల ప్రదర్శనకు గ్రామం నుండి ప్రతి మాదిగ బిడ్డ డప్పు తీసుకొని మంద కృష్ణ మాదిగ రాకను విజయవంతం చేయడం కోసం హనుమకొండ జిల్లా కేంద్రానికి రావాలని విజ్ఞప్తి చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో డప్పు శ్రీను మాదిగ, ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు జన్నే కుమార్ మాదిగ బొల్లం కనకయ్య మాదిగ, బోల్లం స్వామీ మదిగా, కథా కనకయ్య మాదిగ, బొల్లాం కొమ్రయ్య మాదిగ మాడుగుల శివరాజ్, సామాజిక ఉద్యమ నమస్సులతో బొడ్డు శాంతి సాగర్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు

# ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి నీ కలిసిన సింగపూర్ తెలుగు సమాజం ఉపాధ్యక్షులు పుల్లన్న గారి శ్రీనివాస్ రెడ్డి.

ప్రజాగొంతుక పాపన్నపేట న్యూస్:



తెలంగాణ రైజింగ్ ప్రధాన ఎజెండాగా సింగపూర్ పర్యటనకు విచ్చేసిన తెలంగాణా రాష్ట్ర గౌరవనీయ ముఖ్యమంత్రివర్యులు శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారిని, పరిశ్రమలు మరియు ఐటి శాఖా మంత్రివర్యులు శ్రీ దుద్దిళ్ళ శ్రీధర్ బాబును సింగపూర్ తెలుగు సమాజం కమిటీ సభ్యులు కలవడం జరిగింది. తెలంగాణ రైజింగ్ లో భాగంవా తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని సింగపూర్ తెలుగు సమాజం ప్రతినిధులు తెలిపారు. త్వరలో జరుగనున్న సింగపూర్ తెలుగు సమాజం స్వర్ణోత్సవ (50 వ) వేడుకలకు వారిని ఆహ్వానించడం జరిగింది. ముఖ్యమంత్రి గారు సానుకూలంగా స్పందించారు.

# మిస్ చేసుకున్నమొబైల్ 18 నెలల తరవాత రికవరీ

ధైర్యాన్ని కోల్పోకుండా %జజు×=% పోర్టల్ లో నమోదు చేసుకోవాలి.జిల్లా అదనపు ఎస్.పి. అడ్మిన్ .ఎస్.మహేందర్
ప్రజాగొంతుక (మెదక్ ప్రతి నిధి)



మిస్ చేసుకున్న మొబైల్ 18 నెల తర్వాత రికవరీ చేసి బాధితులకు అందజేశారు,ఈ సందర్భంగా మెదక్ జిల్లా అదనపు ఎస్.పి. అడ్మిన్.ఎస్.మహేందర్ గారు మాట్లాడుతూ...పెంటయ్య అనే వ్యక్తి మొబైల్ ను ఔరంగబాద్ గ్రామంలో 2023 జూన్ లో మిస్ చేసుకున్నాడు, అతను వెంటనే పోలీస్ స్టేషన్ కు వచ్చి దరఖాస్తు ఇవ్వగా ఫోన్ నెంబర్ ను మరియు %×వీజు×% నంబర్ ను %జజు×=% పోర్టల్ నందు అప్లోడ్ చేయడం జరిగింది. ఆ మొబైల్ ను గత వారం క్రింద ఉత్తరప్రదేశ్ లో ఆన్ చేయడం జరిగింది. %జజు×=% పోర్టల్ నుండి సమాచారం సేకరించి మొబైల్ దొరికిన వ్యక్తి కి 94 %దీచీూ% ప్రకారం మెదక్ జిల్లా పోలీస్ కార్యాలయం నుండి అతనికి నోటిసు పంపడం జరిగింది. పంపించనియెడల చట్ట పరమైన చర్యలకు సిద్దమౌతామని ఆ నోటిస్ లో పొందుపరచడం జరిగింది. అతను వెంటనే బయపడి కొరియర్ ద్వారా జిల్లా పోలీస్ కార్యాలయానికి మొబైల్ ను పంపించడం జరిగిందని అన్నారు. కాబట్టి మొబైల్ పోయిన వెంటనే ధైర్యని కోల్పోకుండా %జజు×=% పోర్టల్ లో నమోదు చేసుకోవాలి అని జిల్లా అదనపు ఎస్.పి. అన్నారు. మొబైల్ ను బాధితుడికి అందించడం లో కృషి చేసిన . %వీణ% లాయక్ అలీ మరియు .%వీ%.మహేందర్ గౌడ్ ను అబినంధించారు.ఎవరైనా ఫోన్ పోగొట్టుకుంటే, లేదా గుర్తుతెలియని వ్యక్తులు దొంగతనంగా ఎత్తుకొని పోయిన వారు వెంటనే కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన %జజు×=% (సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ పోర్టల్) పూర్తి వివరాలు నమోదు చేసి పోగొట్టుకున్న ఫోన్ ను నేరుగా బ్లాక్ చేయవచ్చని, ఒక వేల పోగొట్టుకున్న వ్యక్తులకు కంప్యూటర్ పరిజ్ఞానం లేనియెడల ప్రతి పోలీస్ స్టేషన్ లో ఒక పోలీసు అధికారిని ఈ %జజు×=ూశీటతీ% కి భాద్యతాధికారి గా నియమించడం జరిగినది అని, అతనిని పోలీసు స్టేషన్ కు వెల్లి సంప్రదించిన అతను %జజు×=ూశీటతీ% లో నిక్షిప్తం చేస్తాడు తద్వారా కోల్పోయిన ఫోన్ను తిరిగి పొందే అవకాశం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. ఈ పోర్టల్ ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని మరియు ఎవరన్నా సెకండ్ హ్యాండ్ ఫోన్స్ అమ్మితే కొనవద్దని సూచించారు.

# ఎంపీడీవో పై ఆగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

ప్రజా గొంతుక ప్రతినిధి : శాయంపేట (జనవరి 18)



హన్మకొండ జిల్లా శాయంపేట మండలంలోని పెద్ద కోడిపాక గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ళ మరియు రేషన్ కార్డు లబ్ధిదారుల జాబితాను క్షేత్రస్థాయిలో పకడ్బందీగా పరిశీలన చేయాలి ప్రభుత్వం ఈ నెల 26 నుంచి నాలుగు కొత్త పథకాలు అమలు చేయనున్న నేపథ్యంలో అర్హుల జాబితాను క్షేత్రస్థాయిలో పకడ్బందీగా పరిశీలన చేయాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు.పెద్దకోడెపాక గ్రామంలో నాలుగు పథకాల లబ్ధిదారుల ఎంపిక కు సంబందించి ఫీల్డ్ వెరిఫికేషన్ ను స్వయంగా పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఈ నెల 26న రిపబ్లిక్ డే పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం అమల్లోకి తీసుకువస్తున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించి క్షేత్రస్థాయిలో సమగ్ర పరిశీలన జరిపి, గ్రామసభల ద్వారా అర్హులైన లబ్ధిదారుల జాబితాను రూపొందించాలని ఫీల్డ్ విజిట్ ను పరిశీలించి అధికారులను ఆదేశించారు. జిల్లాలోని అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూరేలా, లబ్ధిదారుల జాబితాను రూపొందించడంలో అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. అంతకుముందు గ్రామంలో నాలుగు పథకాలకు సంబంధించి సర్వే జరుగుతున్న విషయం ముందస్తు సమాచారం లేదని గ్రామస్తులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, అక్కడున్న ఎంపీడీవో ఇతర అధికారులపై ఎమ్మెల్యే తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సమాచారం ఎందుకు ఇవ్వలేదని అడగ్గా, పొంతన లేని సమాధానం చెప్పడంతో ఎమ్మెల్యే సీరియస్ అయ్యారు. వెంటనే హన్మకొండ జిల్లా కలెక్టర్ కు ఎమ్మెల్యే ఫోన్ చేసి ఎంపీడీవో పని తీరు సరిగా లేదని చెప్పారు. ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టబోతున్న నాలుగు పథకాలల్లో నిజమైన లబ్ధిదారులను ఎంపిక చేయాలని, క్షేత్రస్థాయిలో గ్రామాలల్లో ఇందిరమ్మ కమిటీ సభ్యులను సమన్వయం చేసుకొని వివరాలను సేకరించాలని అక్కడున్న అధికారులకు ఎమ్మెల్యే సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంఆర్ఓ సత్యనారాయణ,ఎంపీడీవో ఫణిచంద్ర, ఏఓ గంగజమున, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దుదిపాల బుచ్చిరెడ్డి, పరకాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మారేపల్లి రవీందర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆబ్బు ప్రకాశ్ రెడ్డి, దుబాసి కృష్ణమూర్తి, నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# జగద్గిరిగుట్ట , పరికి చెరువు స్థలాలను పరిశీలించిన హైడ్రా కమీషనర్ రంగనాథ్

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరిగుట్ట పైన వెంకటేశ్వర ఆలయం దగ్గర జరిగితున్న కబ్జాల విషయం పై పరిశీలనకు విచ్చేసిన హైడ్రా కమీషనర్ రంగనాథ్ ను జగద్గిరిగుట్ట స్థానిక అన్ని పార్టీల నాయకులతో కలిసి పరికి చెరువును కూడా పరిశీలించాలని కొరగా వారు పరికి చెరువును ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు హైడ్రా,రెవిన్యూ అధికారులతో కలిసి స్థలాన్ని సర్వే చేయిస్తామని చెరువును కబ్జా చేస్తున్న వాళ్ళను వదిలిపెట్టే ప్రసక్తే లేదని కచ్చితంగా జైలుకు పంపిస్తామన హద్దులు ఏర్పాటు చేస్తామని అన్నారు. అదే విదంగా వచ్చే బుధవారం నాడు పరికి చెరువు అంశం పైన సమావేశం కూడా నిర్వహిస్తామని దానికి అందరూ సహకరించాలని పరికి చెరువు పరిరక్షణ కొరకు ఒక గ్రూప్ తయారు చేసి ఎప్పటికప్పుడు చెరువు పూడ్చివేత పై సమాచారం ఇవ్వాలని వారు కోరారు.పరికి చెరువును బాలకృష్ణ అనే వ్యక్తి కబ్జా చేస్తున్నాడని స్థానికులు తెలపగా బాలకృష్ణ కబ్జాచేస్తే కచ్చితంగా అరెస్టు చేస్తామని హెచ్చరించారు.అదేవిదంగా జగద్గిరిగుట్ట వెంకటేశ్వర దేవాలయం స్థలంలో అక్రమంగా నిర్మాణాలు జరగకుండా చర్యలు తీసుకుంటామని వివిధ కుల సంఘాల పేరుతో కొందరు డబ్బులు వసూలు చెయ్యడం స్థలాలను అమ్ముకోవడం లాంటి సంఘటనలు జరుగుతున్నాయని తమ దృష్టికి వచ్చిందని వాటిపైన కూడా సమగ్ర సమాచారాన్ని సేకరించి చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని బాద్యులను అరెస్టు చేసి జైలుకు పంపిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్ , సిపిఐ నాయకులు యాదగిరి,వంశీ,కాంగ్రెస్ నాయకులు నరేందర్ రెడ్డి, సాయి పంతుల, ఆంజనేయులు,చారి, మహెష్, అరుణ్, బీజేపీ నాయకులు శేఖర్ యాదవ్, రాజు యాదవ్, సురేష్ రెడ్డి, స్థానిక బస్తి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కొత్త రేషన్ కార్డుల కోసం ఆందోళన చెందొద్దునాగరాజు

ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు..



కొత్త రేషన్ కార్డుల కోసం ఎవరు ఆందోళన చెందవద్దని గుర్రంపోడు మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కొత్త నాగరాజు అన్నారు.శనివారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో కొద్ది మందికి కొత్త రేషన్ కార్డులు వచ్చాయని, ప్రభుత్వం జాబితా విడుదల చేసిందని జరుగుతున్న ప్రచారం అవాస్తవమని ఆయన అన్నారు. ప్రభుత్వం ఎలాంటి జాబితాను విడుదల చేయలేదని,ప్రస్తుతం అర్హులను గుర్తించే ప్రక్రియ కొనసాగుతుందని అన్నారు.రాష్ట్రంలో అధికారంలో ఉన్నది ప్రజా ప్రభుత్వమని,ప్రజల సంక్షేమం కోసమే పని చేస్తుందని అన్నారు. ప్రతి పక్షాలను ప్రజలు ఓడించి బుద్ధి చెప్పినా ఇంకా మార్పు రాలేదని,అసత్యాలను ప్రచారం చేస్తూ ప్రజలను గందరగోలానికి గురి చేస్తున్నారన్నారు.పదేళ్ళ అధికారంలో ఉన్న బిఆరెస్ పార్టీ ఏ ఒక్క పేద కుటుంబానికి రేషన్ కార్డు ఇవ్వలేదని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులను మంజూరు చేస్తుందని,ప్రతి పక్ష నాయకుల మాటలు నమ్మి ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన అన్నారు .

# మహిళలు ఆర్థికంగా ఎదిగేలా ప్రజా ప్రభుత్వం పని చేస్తుంది

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు  ప్రజా గొంతుక ప్రతినిధి :శాయంపేట (జనవరి 18)




హన్మకొండ జిల్లా శాయంపేట మండలంలోని రైతు వేదికలోమహిళలను అన్ని రంగాలల్లో అభివృద్ధి చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం పని చేస్తున్నట్లు నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు.శనివారం శాయంపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్(%చీూజ%) వారి సహకారంతో ప్రజ్వల్ సంఘం శాయంపేట వారి నిర్వహణలో ఉచిత కుట్టు శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై, ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదగడానికి ప్రజా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతుందని తెలిపారు. మహిళల సాధికారతే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పని చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం మహిళలకు ఎమ్మెల్యే చేతుల మీదుగా సర్టిఫికెట్లను అందజేసి, వారితో గ్రూపు ఫొటో దిగారు కార్యక్రమంలో ప్రజ్వల్ సంస్థ సభ్యులు పాల్గొన్నారు.



# ధర్మ జాగృతి మహాసభకు తరలిరండి.

హిందూ, ధార్మిక సంఘాలన్నీ పాల్గొనాలిభక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత: రామకోటి రామరాజు

సనాతన బోర్డె మా లక్ష్యం అని ఆదివారం నాడు గజ్వేల్ లో జరగనున్న సనాతన హిందూధర్మ జాగృతి సంస్థ చేబడుతున్న మహాసభను విజయవంతం చేయాలని శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ అధ్యక్షులు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ చిన్న, పెద్ద, యువతి, యువకులు తేడా లేకుండా హిందూ బంధువులందరు కలిసి రావాలన్నారు. తనతో పాటు ముగ్గురిని తీసుకొచ్చి మన హైందవ ఐక్యతను చాటాలన్నారు. హిందూ సంఘాలన్నీ పాల్గొనాలని కోరారు.ఈ కార్యక్రమంలో శ్రీ సద్గురు మహాదేవ్ స్వామిజీ, జంగం సోమేశ్ పంతులు, రామేశ్వర స్వామి, శివకుమార్ స్వామి, రాజశేఖర్ పంతులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ ఎస్ సి విద్యార్థులు తప్పనిసరిగా పాఠశాలకు హాజరయ్యే విధంగా తల్లితండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి.

మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్. ప్రజాగొంతుక (మెదక్ ప్రతి నిది)



శనివారం చేగుంట మండలం వడియారం జిల్లా పరిషత్ పాఠశాలను కలెక్టర్ సందర్శించారు . ముందుగా జిల్లా పరిషత్ పాఠశాల ప్రాంగణాన్ని, త్రాగునీటి సౌకర్యం, మరుగుదొడ్లు, తరగతి గదులు, కిచెన్ డైనింగ్ హాల్స్ ను కలెక్టర్ పరిశీలించారు. తరగతి గదులలో ఉపాధ్యాయుడిగా మారి విద్యార్థినీ విద్యార్థులకు పాఠాలు బోధించి సామర్థ్యాలను పరీక్షించి సంతృప్తి వ్యక్తం చేశారుఅనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా పరిషత్ పాఠశాల వసతులు కల్పనకు సేగల్ ఫౌండేషన్ వారి సేవలు అభినందనీయమని తెలిపారు తరగతి గదిలో విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించగా ఆశాజనకంగా ఉన్నాయని, ఎస్ ఎస్ సి లో ఉత్తమ ఫలితాలు తథ్యమన్నారు , పదవ తరగతి చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులను తల్లితండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని పాఠశాలకు హాజరయ్యే విధంగా చూడాలని కోరారు. హాజరు శాతం మెరుగుపడితే దానికి అనుగుణంగా ఫలితాలు ఉంటాయన్నారు. ప్రణాళికమైన ప్రత్యేక తరగతులు, ఫెయిల్ అయ్యే స్టూడెంట్స్ పై ప్రత్యేక శ్రద్ధ, 10/10 సాధించే విద్యార్థుల సంఖ్య పెంపు యావరేజ్, బిలో యావరేజ్ స్టూడెంట్ పై ప్రత్యేక యాక్షన్ ప్లాన్ ద్వారా ప్రణాళికలు రూపొందించడం ద్వారా ఉత్తమ విద్యా బోధన అందిస్తున్నామన్నారు. పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు వారిని ప్రత్యేక శ్రద్ధతో పాఠశాలకు హాజరయ్యే విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో వడియారం జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సంబంధిత ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నందమూరి తారక రామారావు 29 వ వర్ధంతి

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



శనివారం రోజున శ్రీ స్వర్గీయ నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి కార్యక్రమాన్ని చౌటుప్పల్ తెలుగుదేశం మండల పార్టీ కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిడిపి మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జ్ బడుగు లక్ష్మయ్య హాజరయ్యారు వారు మాట్లాడుతూ అన్న ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీ స్థాపించి పేదలకు ఎనలేని సేవలు అందించారని వారిని కొనియాడారు.ఈ యొక్క కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి వర్కాల వెంకటేశం గౌడ్ మున్సిపల్ అధ్యక్షులు సుంకరి జంగయ్య గౌడ్ మండల మహిళా అధ్యక్షురాలు ఢిల్లీ కళమ్మ మండల ఉపాధ్యక్షులు నల్ల పర్వతాలు యాదవ్ మారగోని అశోక్ గౌడ్ పాశం రఘుపతి తడక కోటేశ్వర్ ముత్యాల పాపిరెడ్డి చిలువేరు రాజు నూనె వెంకటేశం దూడల జంగయ్య ఆకుల శంకరయ్య చికూరి నరసింహ అంతటి కిష్టయ్య బోదుల గణేష్ సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# కమ్మసేవా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి

ప్రజా గొంతుక  కుత్బుల్లాపూర్




స్వర్గీయ నందమూరి తారక రామారావు 29 వ వర్ధంతి సందర్భంగా శనివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ బహదురుపల్లి చౌరస్తాలో కమ్మసేవా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.కార్యక్రమంలో భాగంగా ఉచిత మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేశారు.అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి పార్టీలకు అతీతంగా పలువురు నాయకులు పాల్గొని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు.ఈ కార్యక్రమంలో కొలను హన్మంత్ రెడ్డి, కొలను శ్రీనివాస్ రెడ్డి కమ్మసేవా సంఘం సభ్యులు బొడ్డు రవిశంకర్ రావు , మాజీ కౌన్సిలర్ బొబ్బ రంగారావు, ఎస్. వీరబాబు, సురేష్,వేణు , అమోగ నరేంద్ర, సురేంద్ర, శివరామ్ ప్రసాద్, సురేష్ బాబు, సాయి తులసి, ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

# ఏ.ఎస్పీ కి ఫ్యాషన్ ఫ్రూట్ మొక్కను బహుకరించిన లయన్ డాక్టర్ గోళ్ళ భూపతి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం ఏఎస్పీ కార్యాలయం లో విక్రంత్ కుమార్ సింగ్ ఏ ఎస్పీ నీ కలసి ఫ్యాషన్ ఫ్రూట్ మొక్కను( అవుట్ డోర్ ప్లాంట్) అందజేయడం జరిగినది.గతం లో ఏఎస్పీ కార్యాలయం లో చేపట్టిన పూలతోటలు మరియు పండ్ల తోటల పెంపకం వాటి పోషణ మొదలగు విషయాల గురించి వివరంగా చర్చి%శీ%డం జరిగినది. గ్రీన్ భద్రాద్రి కార్యక్రమాలు పచ్చదనానికి గత 12 సం.లు గా భద్రాద్రి లో గ్రీనభద్రాద్రి కృషిని అభినందించారు. ఏఎస్పీ స్వయంగా మొక్కల ప్రేమికులు ఇండోర్ మొక్కలు గురించి ఆసక్తి కనబరిచారు. మీరు గతంలో ఎస్పీ కార్యాలయం లో చేపట్టిన తోటలకు సహకారం అందించి నట్లుగానే అదే స్ఫూర్తి ని కొనసాగించవలసిందిగా కోరారు. ఈ సందర్భంగా మొక్కల పెంపకం వాటి పోషణ,నిర్వహించ వలసిన యాజమాన్య పద్ధతులు గురించి వారికి విపులంగా వివరించడం జరిగినది. నా తరపున మీకు కావలిసిన సలహాలు సూచనలువి ఎల్లపుడు అందిస్తానని తెలియ జేయడం జరిగినది.

# అన్నను చంపిన తమ్ముడు..

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,జనవరి 18:



మెదక్ జిల్లా. శివంపేట మండలం, నాను తండాలో తమ్ముడు అన్నను హత్య చేశాడు. గ్రామస్తుల వివరాలు ప్రకారం తండాకు చెందిన అన్నదమ్ములు శంకర్ 28 గోపాల్ 22 రాత్రి ఒకే రూము లో పడుకున్నారు. తెల్లవారుజామున అన్న కాలికి కరెంటు వైర్ చుట్టూ విద్యుత్ షాక్ పెట్టాడు . శంకర్ కేకలు వేయడంతో గోపాల్ పారిపోయాడు. తండ్రి వచ్చి చూసేసరికి శంకర్ మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# మున్సిపల్ చైర్మన్ కు శుభాకాంక్షలు తెలిపిన బొల్లమోని శ్రీకాంత్

ప్రజా గొంతుక న్యూస్ /చౌటుప్పల్



చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు జన్మదినం సందర్భంగా వారిని కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు బొల్లమొని శ్రీకాంత్. అయన మాట్లాడుతూ చౌటుప్పల్ ప్రజల మనస్సు గెలుచుకున్న ప్రజా నాయకుడని, అలుపెరుగని నిరంతరం శ్రమించె ప్రజా సేవకుడని శ్రీకాంత్ అన్నారు.రాష్ట్రంలోనే ఒక ఆదర్శ మున్సిపల్ గా గుర్తింపు కలిగిన మున్సిపాలిటీ చౌటుప్పల్ మున్సిపల్ అని అన్నారు. అభివృద్ధి కోసం నిరంతరం పరితపించే గొప్ప నాయకుడని అన్నారు. మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజ్జు కు బొల్లమోని శ్రీకాంత్ హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పోలోజు అనిల్, అంతటి బాలరాజు, మునుగోడు యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ చింతల రాజు, కేతరాజు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాకారులకు వాలీబాల్ నెట్లు అందజేసిన మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా.

శివంపేట. ప్రజా గొంతుకు న్యూస్,జనవరి 18 :



మెదక్ జిల్లా. శివంపేట మండలం,పిల్లుట్ల సీనియర్ టీం వాలీబాల్ నెట్టు రెండు బాలు అందించిన శివంపేట మండలం జడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా గుర్రాల చింటూ సంద్ర ప్రభాకర్ గుర్రాల గుడ్డు టీంకు అందించడం జరిగింది పిలుట్ల గ్రామంలో రాష్ట్రస్థాయిలో పాల్గొనేటట్టు వ్యక్తులు ఉన్నారు.కాబట్టి పిల్లుట్ల టీం ఏ జిల్లాలో వాలీబాల్ పోటీ లో పాల్గొన్న మెదక్ నర్సాపూర్ శివంపేట కు మంచి పేరు తెస్తున్నటువంటి పిల్లుట్ల సీనియర్ టీంకు మరింత కృషి అందించిన జడ్పిటిసి ఇంకా రాష్ట్రస్థాయిలో మీరు ఎంతో మంచి పేరు తెచ్చుకోవాలని శివంపేట జడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా మాట్లాడారు ఈ కార్యక్రమంలో పిల్లుట్ల బిఆర్ఎస్ గ్రామ ఉపాధ్యక్షుడు పిల్లి శివకుమార్ అందించడం జరిగింది.

# మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

ప్రజా గొంతుక ప్రతినిధి : శాయంపేట (జనవరి 18)



హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఆరేపల్లి గ్రామానికి చెందిన దుర్నాల బాబురావు తండ్రి దుర్నాల దారయ్య ఇటీవల మరణించగా విషయం తెలుసుకున్న భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు శనివారం మృతుడి ఇంటి వద్దకు ధారయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటామని అభయమిచ్చారు. వారితోపాటు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి, మినిమం వేజ్ బోర్డ్ మెంబర్ బాసాని చంద్రప్రకాష్, మాజీ జెడ్పిటిసి చల్లా చక్రపాణి, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మారేపల్లి రవీందర్,దుబాసి కృష్ణమూర్తి, శాయంపేట గ్రామ శాఖ అధ్యక్షుడు చింతల రవిపాల్, చిందం రవి, బాసని మార్కండేయ, వరదరాజు, వెంకటరమణ, వీరన్న కోల శీను లక్ష్మీనారాయణ, శంకరాచారి, తిరుపతి నిమ్మల రమేష్, రంజిత్ ,సదయ్య, కట్టయ్య ,రంగబాబు రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

ఐ ఎన్ టీ యు సి వైస్ ప్రెసిడెంట్ ఎండీ రజాక్. ప్రజా గొంతుక న్యూస్ జనవరి 18 /భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



సింగరేణి కాలరీస్ కొత్తగూడెం ఏరియా పి వి కె 5 గని లో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం పై కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండీ రజాక్ గని మేనేజర్ శ్యాం ప్రసాద్ ను 2024 జనవరి 18 శనివారం కలసి చర్చించారు. ముందుగా కార్మికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నూతనంగా విధుల్లో చేరిన మహిళా ఉద్యోగులకు అన్ని సౌకర్యాలు కలిగిన విశ్రాంతి గదులు ఏర్పాటు చేయాలనీ,మైన్ ఆవరణలో అంతర్గత రహదారులు రోడ్స్ వేయించాలని, వాహనాలకు కావలసిన పార్కింగ్ షెడ్స్ నిర్మించాలని, నూతనంగా ఏర్పాటు చేసిన 5బి బోర్ హెూల్ పంప్ ల వద్ద కార్మికులకు విశ్రాంతి గది నిర్మించాలని, తదితర సమస్యలపై గని మేనేజర్ తో చర్చించారు . పైన పేర్కొన్న సమస్యలు పురోగతి స్థాయిలో ఉన్నవని త్వరలో అన్ని సమస్యలు పరిష్కారం అవుతాయని గని మేనేజర్ హామీ ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమం లో పిట్ సెక్రెటరీ చిలక రాజయ్య సకినాల సమ్మయ్య,బాలు, సంబమూర్తి,బోరింగ్ శంకర్,రామ్మోహన్ రావు, సీతారాం, శ్రీనివాస్,వై. శంకర్, కె. రాజేష్,తదితరులు పాల్గొన్నారు.




# నేడే వాసవి క్లబ్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం.

వాసవి క్లబ్ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలి.
జమ్మికుంట వాసవి క్లబ్ కమిటీ. ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట టౌన్

జమ్మికుంట వాసవి క్లబ్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం రాధాకృష్ణ కళ్యాణమండపం (గీతా మందిర్) లో నేడు ఉదయం 10 గంటలకు నిర్వహించబడుతుందని ఈ కార్యక్రమానికి వాసవి క్లబ్ కుటుంబ సభ్యులందరూ కూడా సమయపాలన పాటించి సమావేశాన్ని విజయవంతం చేయాలని వాసవి క్లబ్ నూతన అధ్యక్ష కార్యదర్శులు అయితు రమేష్ గుడివాడ వెంకట సతీష్ లు ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం నిర్వహించే ఈ సభకు ముఖ్య అతిథులుగా అడ్మినిస్ట్రేటివ్ వైస్ ప్రెసిడెంట్ రేణికుంట్ల శ్రీనివాస్ ఇన్స్టాలేషన్ ఆఫీసర్ ఇల్లందుల కిషోర్ జిల్లా గవర్నర్ హాజరవుతారని వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వాసవి క్లబ్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవానికి ప్రతి వాసవి క్లబ్ కుటుంబ సభ్యులు తమ కుటుంబ సభ్యులతో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు తెలిపారు. ప్రమాణ స్వీకారోత్సవం అనంతరం భోజన సదుపాయాలు ఏర్పాటు చేయడం జరిగిందని మేము అందించే ఆతిధ్యాన్ని స్వీకరించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసే విధంగా ప్రతి ఒక్క వాసవియన్ కృషి చేయాలని వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి పలువురు జడ్పీలు ఆర్పీలు మాజీ అధ్యక్ష కార్యదర్శులు తదితరులు రానున్నట్లు వారు తెలిపారు.



# ప్రధాన రోడ్లపై ప్రమాదాల నివారణకు చర్యలు

ప్రజా గొంతుక న్యూస్ జనవరి 18/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

చుంచుపల్లి మండలం రుద్రంపూర్ పంచాయతీలోని విజయవాడ - భద్రాచలం ప్రధాన రహదారి ప్రమాదాలకు నిలయంగా మారింది .రోడ్డు ప్రమాదాలు ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ఒక ప్రధాన సమస్యగా మారింది. అతివేగం, నిర్లక్ష్యం, మద్యం సేవించడం, వాహనాల సమస్యలు వంటి అనేక కారణాల వల్ల ఈ ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ ప్రమాదాల వల్ల ప్రతిరోజు వందలాది మంది ప్రాణాలు కోల్పోతున్నారు, లక్షలాది మంది గాయపడుతున్నారు.అతివేగంగా వాహనం నడపడం అత్యంత ప్రమాదకరం అయినప్పటికీ అతివేగంగా నడపడం వల్ల ఇది అదుపు తప్పి ప్రమాదానికి దారితీస్తుంది., ట్రాఫిక్ నియమాలు పాటించకపోవడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయి. నిత్యము ప్రమాదాలకు నిలయంగా మారిన కొత్తగూడెం టూ టౌన్ పరిధిలో ఉన్న రుద్రంపూర్ వద్దనున్న ప్రధాన రహదారిపై జరుగుతున్న ప్రమాదాలను నివారించాలని ఏ విధమైన పనులు చేపట్టితే ప్రమాద రహిత రహదారిగా ఉంటుందో దానికి కావలసిన పనులు, మరమ్మత్తులు ఏమేమి చేయాలో సింగరేణి సివిల్ డిపార్ట్మెంట్ అధికారులతో మాట్లాడి చర్చించిన టూ టౌన్ సీఐ రమేష్ కుమార్. ఈ కార్యక్రమంలో సింగరేణి అధికారులు సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ శ్రీనివాసరావు. సివిల్ డిపార్ట్మెంట్ ఎస్ ఈ అచ్యుతరామయ్య మరియు ఐ ఎన్ టి యు సి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే జారే ఆదేశాల మేరకు సర్వేలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

ప్రజా గొంతుక జనవరి 18 అశ్వరావుపేట నియోజకవర్గ ప్రతినిధి

ములకలపల్లి మండలం జగన్నాధపురం లో జరుగుతున్న కొత్త రేషన్ కార్డు రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా మరియు ఇందిరమ్మ ఇళ్ల సర్వే లను శుక్రవారం నాడు అకస్మాత్తుగా పరిశీలించిన స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ఆదేశాల మేరకు శనివారం నాడు ములకలపల్లి మండలంలో జగన్నాధపురం గ్రామం లో జరుగుతున్న కొత్త రేషన్ కార్డు సర్వే ను పరిశీలించిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు సురభి రాజేష్ ఈ సందర్భంగా మాట్లాడుతూ.జగన్నాధపురం గ్రామపంచాయతీ లో కొత్తగా 169 కుటుంబాలు రేషన్ కార్డు కొరకు దరఖాస్తు చేసుకున్నారని,ఆ కుటుంబాలకు సర్వే నిర్వహిస్తున్న సెక్రటరీ ఇబ్రహీం తెలిపినట్లు ఆయన తెలియజేశారు.ఈనెల 22 వ తేదీన జరగబోయే గ్రామసభలో అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు ఆమోదించబడి 26 వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభం కానున్న కొత్త రేషన్ కార్డుల పంపిణీ ద్వారా అందజేయనున్నట్లు తెలిపారు.ఎమ్మెల్యే జారే ఆదినారాయణ నాయకత్వంలో అర్హులందరికీ కొత్త రేషన్ కార్డులు రైతు భరోసా నిరుపేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇందిరమ్మ ఇళ్లు అందుతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో సర్వేలు పంచాయతీ సెక్రెటరీ ఇబ్రహీం,సూపర్ వైజర్ సురేష్,ఎన్ ఎస్ యు ఐ ములకలపల్లి మండల అధ్యక్షుడు గుత్రు సాయిరాం పాల్గొన్నారు.

# జర్నలిస్టుల భవిష్యత్తుకు భరోసాగా నిలుస్తాం

టీయూడబ్ల్యూజే(ఐజేయూ) రాష్ట్ర కార్యదర్శి మధుగౌడ్ ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-



జర్నలిస్టుల హక్కుల సాధన కోసం ప్రభుత్వంపై ఒత్తిడి పెంచుతామని, జర్నలిస్టుల భవిష్యత్‌కు భరోసాగా నిలుస్తామని టీయూడబ్ల్యూజే(ఐజేయూ) రాష్ట్ర కార్యదర్శి మధుగౌడ్ అన్నారు. పట్టణంలోని పటేల్ ఫంక్షన్ హాలులో ఆ యూనియన్ జిల్లా అధ్యక్షుడు సుదర్శన్‌రెడ్డి అధ్యక్షతన నియోజకవర్గ స్థాయి జర్నలిస్టుల ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మధుగౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో జర్నలిస్టుల వైద్యం, పిల్లల విద్య, ఇతర సమస్యలపై ఇబ్బందులు పడుతున్నారని, వాటి సాధన కోసం కేబినెట్‌లో జీఓ తీసుకొచ్చే విధంగా యూనియన్ పని చేస్తుందన్నారు. ఎన్నో ఏళ్ల నుండి జర్నలిస్టుల సంక్షేమం కోసం యూనియన్ పని చేస్తుందన్నారు. 60 ఏళ్లుగా జర్నలిస్టుల పక్షాన పోరాడుతున్న ఏకైక యూనియన్ టీయూడబ్ల్యూజేనన్నారు.డివిజన్ కమిటీ ఎన్నిక...అచ్చంపేట డివిజన్ టీయూడబ్ల్యూజే (ఐజేయూ) నూతన కమిటీని రాష్ట్ర కార్యదర్శి మధుగౌడ్, జిల్లా అధ్యక్షుడు సుదర్శన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి రాములునాయక్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కర్ణయ్య, శ్యాంసుందర్ సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా రేసోజు సాయిబాబు, ప్రధాన కార్యదర్శిగా కొండపల్లి వెంకటయ్య, కోశాధికారిగా లక్ష్మీపతి, ఉపాధ్యక్షులుగా ప్రభాకర్, వెంకటేష్, తాహేర్, హరీష్, సహాయ కార్యదర్శులుగా రాములునాయక్, రవీందర్, సాధిక్, గౌరవాధ్యక్షులుగా శ్రీనివాసరావు, రాజు, వెంకటేష్, గౌరవ సలహాదారులుగా బాల్‌రాజు, శేఖర్, ప్రచార కార్యదర్శులుగా ఎగ్బాల్, సహజానందం, మండలాల కన్వీనర్లుగా ఆంజనేయులు(అచ్చంపేట), నిరంజన్‌గౌడ్(బల్మూర్), ప్రవీణ్(పదర), బుచ్చయ్య(అమ్రాబాద్), బాలరాజు(ఉప్పునుంతల), శంకర్‌నాయక్(లింగాల), నరేష్(చారగొండ), నరేష్(వంగూరు)లను ఎన్నుకున్నారు. అనంతరం 63 మంది సభ్యత్వం డబ్బులు చెల్లించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ సీనియర్ నాయకులు పవన్, రమేష్, శ్రీధర్, నారాయణరావు, కుమార్, నాగేశ్వర్‌రావు, రాజశేఖర్, భరత్, రవి, శ్రీను, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

# చలో మానుకోట జైత్రయాత్రను విజయవంతం చేయండి

ఉద్యమకారుల పోరం మండల అధ్యక్షుడు ఇమ్మడిశెట్టి రవీందర్
ప్రజా గొంతుక ప్రతినిధి :శాయంపేట (జనవరి 18)



హన్మకొండ జిల్లా శాయంపేట మండలంలో ప్రభుత్వం ఉద్యమకారులకు హామీ ఇచ్చినటువంటి 250 చదరపు గజాల స్థలంతో పాటు 25 వేల పెన్షన్ ఇవ్వాలని ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు ఉమ్మడిశెట్టి రవీందర్ డిమాండ్ చేశారు ఈ సందర్భంగా రవీందర్ విలేకరులతో మాట్లాడుతూ ఉద్యమకారులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని కోరారు ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేయడం చేశారు రేపు జరగబోయే మానుకోటలో ఉద్యమకారులు అందరు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల ప్రధాన కార్యదర్శి చల్ల శ్రీనివాసరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు నరహరిశెట్టి రామకృష్ణ ,ఎండి రఫీ, వనం దేవరాజు, ముంజాల నాగరాజు, సదానందం ,రఫీ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి, ప్రజాసమస్యల పరిస్కారమే ప్రధాన ఎజెండా

కొత్తగూడెం నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ఆదర్శ%శీ%గా నిలుపుతా?విమానాశ్రయం, కార్పొరేషన్ కల సాకారం కాబోతోంది(క్రీడాభివృద్ధికి ప్రాధాన్యత కల్పిస్తున్నాం?కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావురూ.45 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే




ప్రజా గొంతుక న్యూస్ జనవరి 18 /భద్రాద్రి కొత్తగూడెం జిల్లా (కొత్తగూడెం ) కొత్తగూడెం నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సమస్యలకు శాశ్వత పరిస్కారం చూపడమే ప్రధాన ఎజెండాగా చేసుకొని అనునిత్యం శ్రమిస్తున్నానని, అవధులు లేని అభివృద్ధి ఫలాలను ప్రజలకు అందించి కొత్తగూడెం నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా నిలుపుతానని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు పునరుద్ఘటించారు. కొత్తగూడెం మున్సిపాలిటీ 27వ వార్డులో పరిధిలోని ప్రగతి మైదానంలో రూ. 20లక్షలు, అదేవిధంగా రూ. 25లక్షల వ్యయంతో చేపట్టనున్న ఎంపవర్మెంట్ సెంటర్ అభివృద్ధి పనులకు శనివారం కూనంనేని శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సభల్లో కూనంనేని మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాలకు జిల్లా కేంద్రంగా ఉన్న కొత్తగూడెం పట్టణాన్ని నగరాలకు ధీటుగా అభివృద్ధి చేసేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నానని, ప్రజలకు కావాల్సిన కనీస మౌలిక వసతుల కల్పనపై ప్రేత్యేక ద్రుష్టి సారించానని తెలిపారు. ప్రజల అవసరాలు గుర్తించి ప్రాధాన్యతా క్రమంలో వివిధ పథకాల్లో నిధులు మంజూరు చేయించి పనులు చేపడుతున్నామని, అభివృద్ధి విషయంలో రాజకీయాలని తావుండబోదని, సమస్యలులేని ప్రతి వార్డు, ప్రతి పంచాయతిగా తెర్చిదిద్దే వరకు విశ్రమించబోనను స్పష్టం చేశారు. నిర్లక్ష్యానికి గురైన క్రీడారగంపై దృష్టిసారించానని, అందుబాటులో ఉన్న క్రీడామైదానాలను, ఓపెన్ జిమ్ములను సకల సౌకర్యాలతో అభివృద్ధి చేయడంతోపాటు పంచాయతి కేంద్రాల్లో క్రీడాకారులకు కావాల్సిన ఏర్పాట్లు చేసి క్రీడలను, క్రీడాకారులని ప్రోత్సహిస్తానని తెలిపారు. సామాన్యులకు సైతం అందుబాటులో వుండే విధంగాని కొత్తగూడెంలో విమానాశ్రయం నిర్మాణం, హరిత హొటల్, అభివృద్ధికి బాటలువేసే కార్పొరేషన్ ఏర్పాటు చేయడం తన కల అని వీటిని సాకారం చేయడం సంతృప్తినిచ్చిందన్నారు. అభివృద్ధిపనులను త్వరితగతిన పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని అధికారులకు సూచించారు. ప్రసాద్ బాబు అధ్యక్షతన జరిగిన కార్యక్రమాల్లో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, చైర్పర్సన్ సీతాలక్ష్మి, తహసీల్దార్ పుల్లయ్య, శేషాంజన్ స్వామి, డీఈ రవీందర్, కౌన్సిలర్లు కంచర్ల జమలయ్య, భూక్య శ్రీనివాస్, ధర్మరాజు, విజయ్ కుమార్, రూక్మెందర్ బండారు, అంబుల వేణు, లక్ష్మణ్, నాయకులు మునిగడప వెంకటేశ్వర్లు, మాచర్ల శ్రీనివాస్, యూసుఫ్, నెరేళ్ల శ్రీనివాస్, దాసరి శ్రీనివాస్, లింగేష్, జోసెఫ్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు

## తునికి నల్ల పోచమ్మ బ్రహ్మోత్సవలు.

పాల్గొన్న జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ సువాసిని రెడ్డి, బండారి గంగాధర్. శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, జనవరి 18:



మెదక్ జిల్లా. నర్సాపూర్ నియోజకవర్గ పట్టణంలో కొలువైనటువంటి శీతల మాత (నల్ల పోచమ్మ ) వామన వార్షికోత్సవాలలో భాగంగా మరియు హోమం కార్యక్రమం అర్చనలు ప్రత్యేక పూజలు అన్నదాన కార్యక్రమం లో ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్పర్సన్ చిలుముల సుహాసిని రెడ్డి, ప్రముఖ సంఘ సేవకులు బండారి గంగాధర్ గారు. అమ్మవారికి మొక్కులు మొక్కడం జరిగింది.అమ్మవారి సన్నిధికి వచ్చినటువంటి ముఖ్య అతిథులకు శాలువతో సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చిరంజీవులు,బండారి సాయి కిరణ్,కుమ్మరి నాగరాజు, గుర్రాల భూపాల్ గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల మనసు గెలుచుకున్న నాయకులు చైర్మన్ వెన్ రెడ్డి రాజు

/ఎండి ఖలీల్ మైనార్టీ నాయకులు ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్



చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు జన్మదినం సందర్భంగా చౌటుప్పల్ మండల కేంద్రంలో ఘనంగా జన్మదిన వేడుకలు జరిగాయి.చైర్మన్ వెన్ రెడ్డి రాజు కు తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం మండల ప్రధాన కార్యదర్శి, మైనార్టీ నాయకులు ఎండి ఖలీల్ హృదయ పూర్వక జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు.ఖలీల్ మాట్లాడుతూ చైర్మన్ రాజు ముందుముందు ఇంకా పెద్ద పెద్ద హొదాలు పొందాలని ఆకాంక్షించారు. రానున్న రోజులలో ఈ ప్రాంత ప్రజలకు చైర్మన్ వెన్ రెడ్డి రాజు సేవలు ఎంతో అవసరమని మున్సిపల్ ప్రజలు వారి వెంట వెన్నంటి ఉండాలని ఖలీల్ కోరారు.



## నెక్కొండలో మోకుదెబ్బ క్యాలెండరు ఆవిష్కరణ

ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి

వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రము లో శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం వద్ద గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ నూతన సంహోత్సరం 2025 క్యాలెండరు ఆవిష్కరణ చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ హాజరై క్యాలెండరు ఆవిష్కరణ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా గౌడ కులస్తుల సమస్యల పరిష్కారం కోసం మోకుదెబ్బ ముందుండి పని చేయాలనిరాబోయే స్థా%ఖు%నిక సంస్థల ఎన్నికల్లో గౌడ కులస్తులు పోటీ చేయాలని, వారి గెలుపు కోసం ప్రతి గౌడ కులస్తులు కృషి చేయాలని పేర్కొన్నారు స్థానిక సంస్థల ఎన్నికల్లో గౌడ కులస్తులు అధిక స్థానాల్లో పోటీచేసి తమ సత్తా చాటాలని రమేష్ గౌడ్ పిలుపునిచ్చారు ఈ కార్యక్రమం లో మోకుదెబ్బ రాష్ట్ర నాయకులు అంబాల రాంగోపాల్ గౌడ్, వరంగల్ జిల్లా సర్వాయి పాపన్న మోకు దెబ్బ గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు కారింగుల సురేష్ గౌడ్, సొసైటీ అధ్యక్షులు కక్కేర్ల నాగయ్య గౌడ్, నెక్కొండ వైస్ ఎంపీపీ ధోనికెలా సారంగపాణి గౌడ్, జిల్లా నాయకులు కొండి రాము గౌడ్, చెన్న కేశవులు గౌడ్, గోపా నాయకులు జక్కుల మధు గౌడ్, మండల అధ్యక్షులు లింగాల వెంకట్ గౌడ్, కదురు సాంబయ్య గౌడ్, కొయ్యేడ శ్రీనివాస్ గౌడ్, జనగాం సాయన్న గౌడ్, మూసిన సారయ్య గౌడ్, దిశ శ్రీనివాస్ గౌడ్, ప్రజా గొంతుక రిపోర్టర్ పబ్బతి సుధాకర్ గౌడ్, గోల్కొండ వెంకట్ గౌడ్, పల్సం రాజేందర్ గౌడ్, కక్కేర్ల అనిల్ గౌడ్, గడ్డం సంతోష్ గౌడ్, గడ్డం వేణుగోపాల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## త్యాగాలకు విలువ ఏది

సంగిశెట్టి క్రిస్టఫర్ భువనగిరి జనవరి 18 ప్రజా గొంతుక ప్రతినిధి



తెలంగాణ రాష్ట్ర సాధన కోసం త్యాగాలు చేసిన ఉద్యమకారులకు విలువ ఏది అని తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర కార్యదర్శి సంగిశెట్టి క్రిస్టఫర్. అన్నారు. శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రం కోసం అనేక పోరాటాలు చేసి పోలీసుల లాఠీ దెబ్బలు తిని జైలు జీవితం గడిపిన ఉద్యమకారుల త్యాగాలకు విలువ లేదా అని ఆయన ప్రశ్నించారు ఝూర?ండ్ రాష్ట్రంలో అక్కడ ఉద్యమకారులను గౌరవిస్తూ అక్కడి ప్రభుత్వం నెలసరి పెన్షన్ ఇస్తూ ఇండ్లు హెల్త్ మిగతా రాయితీలు కల్పిస్తూ గౌరవిస్తున్నది అన్నారు ఝూర?ండ్ రాష్ట్రం లాగానే మన రాష్ట్రంలో ఉద్యమకారులను వారి త్యాగాలను గుర్తించి సంక్షేమ బోర్డు ఏర్పాటు ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు




## రైతు మహా ధర్నాను విజయవంతం చేయండినోముల భగత్ కుమార్

ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు

కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను రుణమాఫీ, రైతు భరోసా పేరిట రైతులకు మోసం చేసినందుకు నిరసనగా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 21వ తారీఖున నల్గొండ పట్టణంలో నిర్వహించబోయే "రైతు మహా ధర్నా" కు రైతుల పక్షాన ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వస్తున్న సందర్భంగా గుర్రంపోడు మండలంలోని ప్రతి గ్రామం నుండి రైతులు భారీగా తరలివచ్చి ధర్నాను విజయవంతం చేయాలని నాగార్జునసాగర్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ పిలుపునిచ్చారు శనివారం మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు ఈ కార్యక్రమంలో గుర్రంపోడు మండలం ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

## లక్ష్మారెడ్డి దశదిన కర్మలో పాల్గొని ,నివాళులు అర్పించిన నోముల భగత్ కుమార్



ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు

గుర్రంపోడు మండల కేంద్రానికి చెందిన (రిటైర్డ్) ఉపాధ్యాయులు వద్దిరెడ్డి లక్ష్మారెడ్డి దశదిన కర్మలో వారి కుమారులు వద్దిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి నరసింహారెడ్డి తో కలిసి పాల్గొని వారి చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను నాగార్జునసాగర్ మాజీ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్ పరామర్శించారు ఈ కార్యక్రమంలోమండల పార్టీ అధ్యక్షులు నాగులవంచ తిరుపతి రావు, %జ్ఞుఖఎం% వైస్ చైర్మన్ పామనగుండ్ల వెంకన్న మండల సీనియర్ నాయకులు మేకల వెంకటరెడ్డి, %జ్ఞుఖఎం% మాజీ డైరెక్టర్ వడిత్య నాగరాజు నాయక్,అధికార ప్రతినిధి సింగం ప్రవీణ్ కుమార్.మాజీ ఎంపిటిసి కేసని వెంకటరెడ్డి,మాజీ సర్పంచ్ మారం గోపాల్ రెడ్డి,కామల్ల రాములు,సిరజ్, మర్ల రమేష్,తదితరులు, పాల్గొన్నారు

## సాగుకు యోగ్యం లేని భూములను పర్శిలించిన కామారెడ్డి జిల్లా కలెక్టర్.

ప్రజాగొంతుక. న్యూస్. కామారెడ్డి ప్రతినిధి. కరుణాకర్ 18/01/25.





సాగుకు యోగ్యంగా లేని భూములను పరిశీలించి వివరాలుబుసమర్పించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. శనివారం కామారెడ్డి మండలం క్యాసంపల్లి గ్రామంలోని భూములను కలెక్టర్ పరిశీలించారు. క్యాసంపల్లి గ్రామంలోని 58 ఎకరాల భూములను పరిశీలించారు. ఇందులో 30 ఎకరాల భూమిని లే ఔట్ చేసి ఉందని, మిగతా 28 ఎకరాలు పంట సాగులో ఉందని అధికారులు తెలిపారు. ఈ పరిశీలనలో ఆర్డీఓ రంగనాథ్ రావు, జిల్లా వ్యవసాయ అధికారి తిరుమల ప్రసాద్, తహసీల్దార్ జనార్ధన్, వ్యవసాయ, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## రైతు బీమా చెక్కు పంపిణీ చేసిన ఎమ్మెల్యే మేఘారెడ్డి

ప్రజా గొంతుక పెబ్బేరు



పెబ్బేరు మండల పరిధిలోబున్యాధిపూర్ గ్రామానికి చెందిన శ్యాంసుందర్ వాళ్ళ అమ్మ సువార్త గారు చనిపోవడం జరిగింది. అందుకుగాను వాళ్ళ కొడుకుకు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు భీమా కింద వారి కుటుంబానికి5 లక్షల రూపాయల చెక్కును ఈరోజు ఎమ్మెల్యే మేఘా రెడ్డి చేతుల మీదుగా వారి కుటుంబానికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ ప్రమోదిని, వైస్ చైర్మన్ విజయ వర్ధన్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్, మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్, యుగంధర్ రెడ్డి, శ్రీహరి, బీరం రాజశేఖర్ రెడ్డి, రాజ గౌడు, శ్యాంసుందర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తలను కంటికి రెప్పల కాపాడుకుంటాం..

## కాంగ్రెస్ కార్యకర్తకు పరామర్శ, ఆర్థిక సహాయం అందజేత



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలంరోడ్డు ప్రమాదానికి గురైన బచ్చన్నపేట మండలం ,తమ్మడపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త పయ్యావుల రాజు నీ పరామర్శించిన బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల బాల్ రెడ్డి ,చేర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ నల్ల నాగుల శ్వేత వెంకన్న . అనంతరం గాయాల పాలైన రాజు కుటుంబానికి తమ్మడపల్లి మాజీ ఉప సర్పంచ్ మట్టి బాలరాజు ఆర్థిక సహాయాన్ని అందించారు. కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ తమ్మడపల్లి గ్రామ శాఖ శ్రీనివాస్ రెడ్డి, యూత్ అధ్యక్షుడు ఎద్దు హరీష్,నాయకులు రాజి రెడ్డి,కాశిరెడ్డి శ్రీనివాసరెడ్డి,గొలకొండ రాజయ్య,సానికరాజయ్య,మహిళా అధ్యక్షురాలు పిల్లి సువర్ణ,కాంసాని మధు,రంగు అశోక్, కుడుదుల సిద్దయ్య, దొమ్మట సిద్దులు, జెగ్రిపోతుల మధు,మానుల్పాటి రమేష్,తదితరులు పాల్గొన్నారు.

# పేదల సొంత ఇంటి కల నెరవేరుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం....



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలంప్రతి మండలంలో ఇందిరమ్మ మోడల్ హౌజ్ నిర్మాణం చేస్తున్నట్లు గృహ నిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రకటించడం గొప్ప విషయమని బచ్చన్నపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నల్లనాగుల శ్వేతా వెంకన్న అన్నారు. ఈ సందర్భంగా బచ్చన్నపేట మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇల్లు మోడల్ హౌస్ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొని అనంతరం వారు మాట్లాడుతూ.ప్రజాపాలనలో ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతి దరఖాస్తుదాడి ఇంటికి వెళ్లి అధికారులు సర్వే నిర్వహించారని అన్నారు . ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి కండిషన్లు ఏమీ లేవని, పేదవారైనా ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు వస్తాయని, పేదవారి ఇంటి కల నెరవేర్చడమే సీఎం రేవంత్ రెడ్డి, జనగమ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి లక్ష్యం అని అన్నారు. పదేళ్లు ఇండ్ల కోసం, రేషన్ కార్డుల కోసం ఎదురుచూసి ప్రజలు టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని నేల కూల్చి ఆ నేలపై ఇప్పుడు ఇందిరమ్మ ఇండ్లను నిర్మించబోతున్నారని తెలియజేశారు. గత పది ఏళ్ల నుండి రేషన్ కార్డులు రాక ప్రజలు ఇబ్బందులకు గురైన పట్టించుకునే నాధుడే లేదని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రేషన్ కార్డుల ప్రక్రియ కొనసాగుతుంది ప్రతి ఒక్క కుటుంబానికి రేషన్ కార్డు వస్తుందని తెలియజేశారు. ఈ సందర్భంగా యూత్ అధ్యక్షుడు ఎద్దు హరీష్, మాస పేట రవీందర్ రెడ్డి,దాచేపల్లి నర్సింగరావు, గణపురం నాగేష్ ,మట్టి బాలరాజు, నల్ల మహేందర్ , గిద్దల రమేష్, గుర్రపు బాలరాజు, వద్ది ఎల్లయ్య, అల్వాల ఎల్లయ్య, పర్వతం యాదగిరి,ఉపేందర్ రెడ్డి, బాబు, అఖిల్, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఎఫ్ఐ 3వ మహాసభలను జయప్రదం చేయండి

ఎస్ఎఫ్ఐ హన్మకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్
ప్రజా గొంతుక ప్రతినిధి : హన్మకొండ (జనవరి 18)



హనుమకొండ లో జరిగే భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా మూడో మహాసభలను విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు స్టాలిన్ మంద శ్రీకాంత్ అన్నారు శనివారం మహాసభల కరపత్రాలను కాకతీయ యూనివర్సిటీలో పరిపాలన భవనం ముందు విద్యార్థులతో కలిసి విడుదల చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థుల పరిస్థితి అయోమయంగా ఉంది అన్నారు రాష్ట్రంలో కొత్తగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి విద్యార్థులు అనేకమైన విద్య రంగా సమస్యలతో తీవ్రమైన ఇబ్బందులు పడుతున్న కూడా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు పట్టించుకోవడం లేదన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి తెలంగాణ రాష్ట్రంలో సంవత్సరం నర అవుతున్న కూడా ఇప్పటివరకు రాష్ట్రానికి విద్యశాఖ మంత్రిని కేటాయించలేదన్నారు విద్య రంగ సమస్యలను పరిష్కరించడంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు అధికార యంత్రం కూడా విద్య రంగ సమస్యలను పరిస్కరించడంలో పూర్తిగా నిర్లక్ష్యంగా ఉన్నారన్నారు విద్యార్థులకు గత మూడు సంవత్సరాల నుండి స్కాలర్షిప్లు ఫీజు రీయింబర్స్ మెంట్ రాక తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు అన్నారు ఈ మాహసభలో మేధావులతో విద్యార్థులతో చర్చించి రాష్ట్రంలో విద్యారంగ సమస్యలపై సానుకూలంగా చర్చలు జరిపి భవిష్యత్తు కార్యక్రమాలకు సిద్ధం అవుతమన్నారు ఈ మాసభలకు విద్యార్థులు మేధావులు యువత భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షురాలు పరిమళ గణేష్ అజయ్ వివేక్ పృథ్వీరాజ్ కళ్యాణ్ సందీప్ రాజకుమార్ ప్రదీప్ సాయి తదితరులు పాల్గొన్నారు

# మెడికల్ ఎంప్లాయిస్ వర్కర్స్ జీతాలు వెంటనే చెల్లించాలి. ఏఐటీయూసీ. ధర్నా

**ప్రజాగొంతుక. న్యూస్.కామారెడ్డి.18/01/25. ప్రతినిధి.కరుణాకర్.**






ఏఐటీయూసీ అనుబంధ సంఘం. మెడికల్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ కామారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కామారెడ్డి కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించి అనంతరం . కామారెడ్డి జిల్లా పరిపాలన అధికారి. సహిద్ అహ్మద్ మసూర్.. బాన్సువాడ ఎల్లారెడ్డి జిల్లాలో నటువంటి మండల ఆస్పత్రులు రెండు నెలలు వేతనాలు ఎల్లారెడ్డి బాన్సువాడ నాలుగు నెలలు వేతనాలు ఇవ్వాలని జిల్లా అధికారికి ధర్నా నిర్వహించి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ప్రధానంగా బాన్స్వాడ ఎల్లారెడ్డి డివిజన్ కేంద్రాల్లో నిరుపేద ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ అనేక రకాల సంబంధించిన పనులు నిర్వహిస్తున్న శానిటేషన్ పేషెంట్ కేర్ సెక్యూరిటీ గార్డ్ కార్మికులకు పనిభారంతో పాటు అనేక సమస్యలు ఎదుర్కోవడం జరుగుతుంది. అదేవిధంగా కార్మికులకు నాలుగు నెలల వేతనం లేక ఇల్లు కిరాయి నిత్యవసర సరుకులు స్కూల్ ఫీజులు ఆరోగ్య పరిస్థితి అనేక రకాలైనటువంటి పొదుపు సంఘాలు గ్రూపులు లాంటివి డబ్బులు తీసుకుని కార్మికులు అనేక ఇబ్బందులకు పాల్పడుతున్నారు వేతనాలు ఇవ్వమని స్థానిక డాక్టర్లను అడుగుతే కాంట్రాక్టర్లకు తెలియజేయడం జరిగింది కాంట్రాక్టర్లు మాకు ఆరు నెలలుగా బిల్స్ ప్రభుత్వం ఇవ్వలేదని కార్మికులకు మేము ఇవ్వలేమని చేతులెత్తేస్తున్నారు ఇప్పటికైనా కాంట్రాక్టర్ల పైన సబ్ కాంట్రాక్టర్ల పైన ప్రభుత్వం చర్య తీసుకుని క్రిమినల్ కేసులు నమోదు చేయాలని మెడికల్ ఎంప్లాయిస్ వర్కర్ యూనియన్ గా డిమాండ్ చేస్తా ఉన్నాం 60 జీవ ప్రకారం వేతనాలు చెల్లిస్తున్న 15, 600 కార్మికులకు 11000 పి ఎఫ్ ఈ ఎస్ ఐ 3600 అదనంగా జిల్లాలు కాంట్రాక్టర్లకు ఒక కార్మికుని 1000 రూపాయలు దోపిడి గురవుతున్నాయి అదేవిధంగా హాజరుకాని సమయానికి రాని పైసలు కూడా కట్ చేయడం జరుగుతుంది ఇలాంటి దోపిడీ చేసి కార్మికులకు కనీసం ఒప్పంద మైనటువంటి 11,000 కూడా సరిగా ఇస్తలేని పరిస్థితి జిల్లాలో ఉంది ఇప్పటికైనా రాష్ట్ర వైద్యాధి విధాన పరిషత్ అధికారి రాష్ట్ర వైద్య శాఖ అధికారులు మంత్రులు వారిపై చర్య తీసుకోవాలని పెరిగిన ధరలు కనుగుణంగా సుప్రీంకోర్టు జీవ ప్రకారం కనీస వేతనం మనిషి బతకడానికి 21 ఇవ్వాలి లని ఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తాం అన్న లేనియెడల జనవరి అనగా ఈనెల 27 28 నుండి ఆసుపత్రుల ముందు నిర్వాధిక సమ్మె నిర్వహిస్తామని జిల్లా అధికారులకు తెలియడం జరిగింది ఇప్పటికైనా బకాయి ఉన్న వేతనాలు చెల్లించాలని అదేవిధంగా ప్రతి కార్మికునికి కార్మికురాలకు ఈఎస్ఐ పీఎఫ్ సౌకర్యం కాంట్రాక్టర్ కట్టాలని మెడికల్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ గా డిమాండ్ చేస్తున్న ఈ కార్యక్రమంలో మెడికల్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు.. ఎల్ దశరథ్. ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు పి బాలరాజు కామారెడ్డి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి జిల్లా అధ్యక్షురాలు కే రేణుక మరియు కార్మికులు గంగారం కాశి రావు సురేఖ సాయి బాబా కళ్యాణి సంగీత శారద పోషవ్వ మహేందర్ సాయిలు సాయిబాబా గంగారం ఈ ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు

# సనాతన ధర్మంపై పాట ఆడియో ఆవిష్కరణ


ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్



సామాజిక సాహిత్య సాంస్కృతిక సేవా సంస్థ నా ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాయారావు విశ్వేశ్వర్ రావు స్వరకల్పన లో రంగరాజు రంగారావు రచించన సనాతన ధర్మంపై పాట ఆడియో ఆవిష్కరణ కార్యక్రమం సూరారం కాలనీ, శ్రీ కళ్యాణ రామచంద్రస్వామి దేవాలయములో శనివారం జరిగింది.నా ఫౌండేషన్ వ్యవస్థాపకులు గోగులపాటి కృష్ణమోహన్ అద్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ కవి, అవధాని, హాస్యబ్రహ్మ డా. శంకరనారాయణ పాల్గొని ఆడియో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హాస్యబ్రహ్మ డా. శంకరనారాయణ మాట్లాడుతూ... సనాతన అంటే ఎల్లప్పుడు ఉండేదని, ఆది అంతం లేనిదని, అదే మన సనాతన ధర్మం గొప్పతనమని తెలిపారు, ఈ సనాతన ధర్మం గొప్పతనాన్ని చాటుతూ రంగరాజు రంగారావు ఒక అద్భుతమైన పాటను రాయడం, దానికి రాయారావు విశ్వేశ్వర్ రావు స్వరకల్పన చేయడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా తన ప్రసంగంలో సనాతన ధర్మం విశిష్టతను తెలియజేస్తూ మధ్యమధ్యలో హాస్యాన్ని జోడించి సభికులను ఉత్తేజపరిచారు.సభాధ్యక్షుడు, నా ఫౌండేషన్ వ్యవస్థాపకులు గోగులపాటి కృష్ణమోహన్ మాట్లాడుతూ సనాతన ధర్మం గురించి, దాని గొప్పతనం గురించి రచయిత చక్కగా వివరించారని తెలిపారు. మన ధర్మం పై ఎన్నో దాడులు జరిగాయని, అయినా మన ధర్మం చెక్కుచెదరడం లేదని ఈ విషయాలను రచయిత వీణుల విందుగా పాటలో పొందుపరచడం విశేషమని పేర్కొన్నారు.పాట రచయిత రంగరాజు రంగారావు మాట్లాడుతూ అన్య మతస్థులు సనాతన ధర్మాన్ని తూలనాడటం తట్టుకోలేక సనాతన ధర్మం విశిష్టతను తెలియపరిచేందుకే ఈ పాటను రచించినట్లు తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో శ్రీ రామాలయం కమిటి అద్యక్షుడు రవీందర్ యాదవ్, స్వరకల్పన రాయారావు విశ్వేశ్వర్ రావు, మంత్రి శేషారావు తదితరులు మాట్లాడుతూ సనాతన ధర్మం గొప్పతనాన్ని, పాట రచనా శైలిని చాటి చెప్పారు. ఈ పాటలో సనాతనం గొప్పతనం గురించి సుందరంగా పాటను తీర్చిదిద్దడం గొప్ప విషయం అని వారన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన కార్యదర్శి సామంతపూడి మోహన రాజు, రామచంద్రారెడ్డి, వెంకటేష్, చింతపట్ల వెంకటరమణాచార్యులు, సింహాచలం శ్రీధరాచార్యులు, పాపయ్య, సురేష్ శర్మ, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# స్పెషల్ డ్రైవ్ లో భాగంగా గుడుంబా కేంద్రాలపై దాడులు

ప్రజా గొంతుక/ కేసముద్రం/ జనవరి /18



గుడుంబా ను నిర్మూలించేందుకు ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ శ్రీ కమలహాసన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు జరుగుతున్న స్పెషల్ డ్రైవ్ లో భాగంగా ఈరోజు గూడూరు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని కేసముద్రం మండలం లోని గిర్ణి తండా, అమీనపురం, %చీ=% నగర్, బ్రహ్మం గారి గుడి తండా, గ్రామాల్లో గూడూరు ఎక్సైజ్ స్టేషన్ సిబ్బంది నాటు సారాయి కేంద్రాలపై దాడులు నిర్వహించడం జరిగింది.ఈ దాడులలో 1 కేసు నమోదు చేసి, ఇద్దరిని అరెస్టు చేయడం జరిగింది, 12 లీటర్ల నాటు సారా స్వాధీనం చేసుకొని, 200 లీటర్ల చెక్కెర పానకాన్ని ధ్వంసం చేయడం జరిగింది.అరెస్టు చేసి %వీ=వా% కేసముద్రం గారి ముందు బైండోవర్ చేయటం జరిగింది...వారి వివరాలు1) నూనె ముత్తమ్మ, %=/శీ%. బ్రహ్మంగారి గుడి తండా, 2) బానోతు నిర్మల, %=/శీ%. బ్రహ్మంగారి గుడి తండా.ఈ దాడులలో గూడూరు %జ×% భిక్షపతి, గూడూరు %వా×% రాజేశ్వరి మరియు సిబ్బంది సుధాకర్, నరేష్, గద్దర్, మల్లికార్జున్ పాల్గొన్నారు.ఇందుమూలంగా ప్రజలకు తెలియజేయునది ఏమనగా ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ శ్రీ కమలహాసన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు నాటు సారా కేంద్రాలపై నాటు సారా ముడి సరుకు రవాణా దారులపై నిఘా పెంచామని, నాటు సారా తయారుచేసిన, అమ్మిన, కొనినా, రవాణా చేసిన, నాటు సారా తయారీకి ఉపయోగించు ముడి పదార్థాలైన బెల్లం, పట్టిక, నాటు సారా తయారీకి వాడే చెక్కర మరియు ఈస్టులను కూడా అక్రమంగా రవాణా చేసిన నిలువ చేసిన చట్ట పరంగా చర్యలు తీసుకోబడతాయని తెలియజేస్తున్నాము. స్పెషల్ డ్రైవ్ లో భాగంగా విస్తృతంగా దాడులు నిర్వహించనున్నామని, చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోనున్నామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాము.

# దండోరా అంటే సమ న్యాయం, సామాజిక న్యాయం. మేమెంతో మాకంత అనే నినాదమే

**నూర్ బాషా /దూదేకుల ముస్లిం సంక్షేమ సంగం మరియు ఆల్ ఇండియాదళిత ముస్లిం ఎస్సీ రిజర్వేషన్, ఫోరమ్ జాతీయ అధ్యక్షులు షేక్ సత్తార్ సాహెబ్.**

**ప్రజాగొంతుక( హైదరాబాద్ ప్రతినిధి)**



నూర్ భాషా/ దూదేకుల ముస్లిం సంక్షేమ సంఘం మరియు ఆల్ ఇండియా దళిత ముస్లిం ఎస్సీ రిజర్వేషన్ ఫోరం జాతీయ అధ్యక్షులు షేక్ సత్తార్ సాహెబ్

ఎం.ఆర్.పి.ఎస్. వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ సోదరులు 30 ఏళ్ల నుండి చేస్తున్న ఎస్.సి. వర్గీకరణ ఉద్యమం న్యాయమైనది. ఎస్సి లోని 59 కులాలకు వారి వారి జనాభా దామాషా ప్రకారం ఎస్సి ఫలాలు అన్ని సమానంగా అందాలనేదే అర్థం. మాల మాదిగలే కాకుండా మిగిలిన 57 ఉప కులాల వారు కూడా సమానంగా అన్ని ఎస్సి ఫలాలు పొందాలి అనేదే వారి ఆలోచన, ఆశయం. మాల సోదరులకు అన్యాయం చేయాలానే ఉద్దేశం కాదు. అందుకే నేను ఈ ఎస్సి వర్గీకరణకు సంపూర్ణ మద్దతు 2008 నుండే తెలియజేయు చున్నాను.మద్దతు తెలియ జేయడం అంటే మాల సోదరులకు వ్యతిరేకం కాదు. నేను జెబి రాజు గారితో కలిసి కూడా పనిచేసినాను. అదేవిదంగా జెబి రాజు గారు, కీ.శే. గద్దరన్న గారు, అద్దంకి దయాకర్ సోదరులు కూడా మంద కృష్ణ మాదిగ సోదరులు చేపట్టిన ఎస్సి వర్గీకరణ ఉద్యమానికి మద్దతు తెలిపినారు.నేను మద్దతు తెలియ జేయడమే కాకుండా మంద కృష్ణ మాదిగ సోదరులు ఈ వర్గీకరణ కొరకు మరియు వికలాంగుల నెల సరి పెంక్షన్ పెంపుదల, బిసిల్లోనే అత్యంత వెనుకబడిన ఎం.బి.సి. కులాలకు ప్రత్యేక రిజర్వేషన్ కొరకు 2008లో చేపట్టిన 5 నెలల సంపూర్ణ రథయాత్రలో ఎంబిసి కులాల తరపున నేను, వెంకటయ్య, సూర్యారావు, ఉపేంద్ర సోదరులు మొదలగు వారు, వికలాంగుల తరపునుండి కొల్లి నాగేశ్వరరావు పాల్గొనడం జరిగినది.ఈ ఐదు నెలల రథ యాత్రలో ఒక్క రోజు కూడా విడవకుండా అన్ని రోజులు మంద కృష్ణ మాదిగ సోదరుని తో కలిసి ప్రయాణించడం జరిగింది. ఈ రథయాత్ర వల్ల వర్గీకరణ జరగలేదు, ఎంబిసి కులాలకు ప్రత్యేక రిజర్వేషన్ రాలేదు కాని వికలాంగులకు మాత్రం రొండు వందల రూపాయల పెంక్షన్ నుండి నెలకు ఐదు వందల రూపాయలు పెంక్షన్ మంజూరి అయింది. నేడు అదే పెంక్షన్ తెలంగాణా రాష్ట్రంలో ప్రతి నెలా నెలకు 4,016/- రూపాయలు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నూరు శాతం వైఖల్యం ఉన్న ప్రతి వికలాంగులకు 15,000/- రూపాయలు నెలకు పెంక్షన్ కొన్ని లక్షల మంది వికలాంగులు పొందుతున్నారు. ఇదంతా మంద కృష్ణ మాదిగ సోదరులు చేసిన రథ యాత్ర ఫలితమే అని ఇరు రాష్ట్ర ప్రజలకు, పాలకులకు తెలిసిన యాదార్థమే కదా. కుల మత ప్రాంతాలకు అతీతంగా నేడు లక్షల మంది వికలాంగులు అందరు నేడు పెంక్షన్లు పొందుతున్నారు. దీనిలో వికలాంగులైన మాల సోదర సోదరీమణులు కూడా పెంక్షన్లు పొందుతున్నారు. మరి మాల సోదరులకు కూడా మంద కృష్ణ మాదిగ సోదరులు మేలు చేసి నట్లే గదా,ఇక నేడు ఇరు రాష్ట్ర తెలుగు ప్రజలు రాజీవ్ గాంధీ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా గుండె జబ్బులు ఉన్న ప్రతి ఒక్కరు ఉచిత ఆపరేషన్లు, ఉచిత వైద్యం పొందు తున్నారు అంటే అది మంద కృష్ణ మాదిగ సోదరులు చిన్న పిల్లల గుండె జబ్బుల ఉచిత వైద్యం కొరకు చేసిన ఉద్యమ ఫలితమే. ఆ విషయం ఆనాటి దివంగత గౌరవ ముఖ్యమంత్రి వర్యులు కీ. శే. డాక్టరు వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారే స్వయంగా అసెంబ్లీలోనే ఒప్పుకున్నారు. కుల మత ప్రాంతాలకు అతీతంగా రొండు తెలుగు రాష్ట్రల్లో లక్షల మంది ఉచిత గుండె ఆపరేషన్లు, ఉచిత వైద్య సదుపాయం పందు తున్నారు. ఆ ఉచిత వైద్య సదుపాయాలు మాల సోదర సోదరీమణులు కూడా పొందు తున్నారు. అది మంద కృష్ణ మాదిగ ఉద్యమ ఫలితమే కదా. మరి మాల ప్రజలకు కూడా మంద కృష్ణ మాదిగ సోదరులు మేలు చేసినట్లే కదా.అదేవిదంగా మంద కృష్ణ మాదిగ సోదరులు మరో రొండు ఉద్యమాలు చేసినారు. ఒకటి వయోవృద్దలకు పెంక్షన్, రొండు వితంతువులకు పెంక్షన్. ఈ రొండు ఉద్యమాలవల్ల నేడు కుల మత ప్రాంతాలకు అతీతంగా రొండు తెలుగు రాష్ట్రల్లో లక్షల మంది వయో వృద్దులు, వితంతువులు ప్రతి నెల పెంక్షన్లు పొందుతున్నారు. ఈ పెంక్షన్లను మాల వృద్దులు, వితంతువులు కూడా పొందు తున్నారు. మరి ఇది కూడా వారికి మంద కృష్ణ మాదిగ చేసిన మేలే కదా,మరో ముఖ్యమైన ఉద్యమం ఎస్సి, ఎస్టీ ప్రభుత్వ ఉద్యోగులకు ప్రమోషన్లలో కూడా రిజర్వేషన్ కావాలని పోరాష్టం చేసింది కూడా అదే మంద కృష్ణ మాదిగ సోదరుడే కదా. దీనిలో ఎస్సి ఎస్టీ ప్రభుత్వ ఉద్యోగులు అందరు ప్రమోషన్లలో రిజర్వేషన్లు పొందు తున్నారు. దీనిలో మాల ఉద్యోగస్తులు కూడా లబ్ది పొందుతున్నారు కదా,ఇక మంద కృష్ణ మాదిగ చేపట్టిన ఎస్సి వర్గీకరణ తప్పు ఎలా అవుతుంది ? మాల ప్రజలకు నష్టం ఎలా అవుతుంది? ఈ ఉద్యమ స్ఫూర్తి ఎస్సి ల్లోని 59 కులాలకు వారి జనాభా దామాషా ప్రకారం వారికి వాటా దక్కాలెనేదే ద్వేయం కదా. దీనిలో ఎవరికీ నష్టం జరగదు. ఇక మాల సోదరులకు నష్టం జరిగే ప్రసక్తి ఉండదు,అంతే కాదు కారంచేడు, చుండూరు మొదలగు చోట్ల మాల సోదరులను అగ్ర కులాల వారు చంపినపుడు, దాడులు చేసినపుడు మంద కృష్ణ మాదిగ సోదరుడే పోరాడినాడు. ఇది అందరికి తెలిసిన యాదార్థం,మంద కృష్ణ మాదిగ సోదరులు చేసిన సుమారు నాలుగు ఉద్యమాల్లో నేను మరి కొందరు నిరంతరంగా పాల్గొనడం జరిగినది. దాదాపుగా అన్ని అందరు ప్రజలకు ఉపయోగపడే ఉద్యమాలే. ఆ ప్రజా సంక్షేమ ఉద్యమాలకో మేము కూడా పాల్గొనడం మా అదృష్టంగా భావిస్తున్నాము. లక్షల మంది లబ్ది దారుల్లో కొందరి దీవెనలు ఉన్నా అది మా జన్మ ధన్యమైనట్లుగానే భావిస్తాము.నిజంగా ఏ రాజకీయ నాయకులు, కుల సంఘ నాయకులు, వేరే ఏ నాయకులు చేయలేని ప్రజా సంక్షేమ ఉద్యమాలు చేసిన ఏకైక వ్యక్తి మంద కృష్ణ మాదిగ సోదరులే అని మేము నిర్మొహమాటంగా చెబుతూన్నాము. ప్రజలు కూడా చెబుతున్నారు. ఒప్పు కుంటున్నారు. ఇన్ని మంచి పనులు చేసిన ఏకైక వ్యక్తి సోదరులు మంద కృష్ణ మాదిగ చరిత్ర పుటల్లో ఓ చిరంజీవిగా, ఓ ధ్రువతారగా నిలిచి పోతారు.అందుకే మేము మంద కృష్ణ మాదిగ సోదరులు 30 ఏళ్ళు ఎస్సి వర్గీకరణకు చేస్తున్న ఉద్యమానికి 2008 నుండి సంపూర్ణ మద్దతు తెలుపుతూ తన వెంట ఉండి పోరాటంలో పనిచేస్తున్నాము. నేడు ఈ మంచి ఉద్యమానికి అనేక కుల సంఘ నాయకులు, పార్టీల నాయకులు, అనేక ప్రజానాయకులు, అనేక మంది విద్యావంతులు, మాజీ న్యాయమూర్తులు, మాజీ ఐఎఎస్ అధికారులు, అనేకమంది సేవాతత్తరులు అనేక మంది సీనియర్ ఉద్యమకార్తులు మంద కృష్ణ మాదిగ చేస్తున్న ఎస్సి వర్గీకరణ ఉద్యమానికి సంపూర్ణ సపోర్టు చేస్తున్నారు. ఒక అతి ముఖ్యమైన విషయం జస్టిస్ ఉషా మెహర కమిషన్ ఎస్సి వర్గీకరణ చేయాలని సిఫారసులు చేసింది. దాదాపుగా అన్ని రాజకీయ పార్టీలు సపోర్టు చేసినవి. ప్రధాన న్యాయస్థానం ఎస్సి వర్గీకరణ చేయాలి అని తీర్పు చెప్పినది. గౌరవ ప్రధాని గారు సానుకూలం వ్యక్తం చేసినారు. మన రాష్ట్ర ప్రభుత్వం ఎస్సి వర్గీకరణ చేయడానికి సిద్ధంగానే ఉన్నామని చెబుతుంది. అయినా కొందరు మాల నాయకులు అడ్డుపడుతున్నారు.ఒక అతి ముఖ్యమైన విషయం రాజ్యాధికారమే మాస్టర్ కి" అన్నట్లు ఇక్కడ మోడీజీ నే మాస్టర్ కీ" అంటే గౌరవ ప్రధాని శ్రీ మోడీ గారు తెలుసుకుంటే ఏలా అయితే రొండు మూడు శాతం పేదలు ఉన్న అగ్ర కులస్తులకు ఎటువంటి కమిటీ, కమిషన్ రిపోర్టులు లేకుండానే %జుబొ% పేరుతో 10 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ చట్టం చేసినారో అదే పద్ధతిలో "ఎస్సి వర్గీకరణ చట్టం" తీసుకుని 9 వ షేడ్యూల్ లో చేరిస్తే అసలు ఎటువంటి సమస్యలు ఉండవు. అన్ని రాష్ట్రలు తప్పకుండ ఎస్సి వర్గీకరణ అమలు చేస్తవి. ఆ దిశగా మంద కృష్ణ మాదిగ సోదరులు గౌరవ ప్రధాని మోడీ గారిపై ఒత్తిడి తీసుకు వస్తే ఎస్సి వర్గీకరణ తప్పకుండా నెరవేరుతుంది,ఆదిశగా మంద కృష్ణ మాదిగ సోదరులు ముందుకు సాగాలని త్వరగా ఎస్సి వర్గీకరణ జరగాలని ఆశిస్తూ ధన్యవాదములతో శ్రేయోభిలాషి షేక్ సత్తారు సాహెబ్, జాతీయ అధ్యక్షులు నూర్ బాష్/దూదేకుల ముస్లిం మరియు అల్ ఇండియా దళిత ముస్లిం ఎస్సి రిజర్వేషన్ ఫోరం, హైదరాబాద్. 9989455736,అదేవిదంగా మంద కృష్ణ మాదిగ సోదరులకు మా దళిత ముస్లిం కులాల విన్నపం :- మేము మీకు సపోర్టు చేస్తున్నట్లే మీరు కూడా మా ఎస్సి హోదా/రిజర్వేషన్ తిరిగి సాధించు కునే ఉద్యమాన్ని మీరే స్వయంగా సారద్యం వహిస్తూ నడపాలని, నడిపిస్తారని ఆశిస్తూ కోరుతున్నాము.విషయం:- స్వాతంత్ర్యం రాకముందే అసనాటి బ్రిటీష్ ప్రభుత్వం చివరి సారిగా 1931సంవత్సరంలో జనాభా లెక్కలు తీసి ముస్లింల లోని 96 కులసలను దళిత ముస్లిం ఎస్సి మూలవాసి కులాలుగా గర్తించి 1936 సంత్సరంలో మతాలకు అతీతంగా వివక్షకుగురౌతూ, అభివృద్ధికి దూరమై అపరిశుభ్రమైన వృత్తులతో అట్టడుగు జీవితాలు సాగిస్తున్న 96 దళిత ముస్లిం కులసలకు ఎస్సి రిజర్వేషన్ కల్పించిన్నారు అదేవిదంగా దళిత హిందూ కులాలకు, దళిత క్రైస్తవ కులాలకు, దళిత సిక్కు, దళిత బౌద్ధ కులాలకు ఎస్సి హోదా కల్పించినారు కాని మనకు స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఆనాటి మన కేంద్ర ప్రభుత్వం ఆగస్టు 10 వ తారీఖు 1950 రోజున (10-08-1950) రాజ్యాంగానికి వ్యతిరేకంగా రాష్ట్రపతి ఉత్తర్వులు 1950 పారా - 3 ద్వారా అప్పటి వరకు కొనసాగిన ఈ ఎస్సి హోదా/ రిజర్వేషన్లను కేవలం హిందూ దళిత కులాలకు మాత్రమే పరిమితం చేసి హిందూ ఏతరులైన దళిత ముస్లిం, దళిత క్రైస్తవ, దళిత సిక్కు, దళిత బౌద్ధ కులాలకు తొలదించినారు. దళిత ముస్లిం కులాలను ఓబీసీలుగా ప్రకటించినారు. కాని మండల్ కమీషన్ సిఫారసులు ఇచ్చేవరకు ఆ ప్రకటించిన ఓబీసీ హోదా కూడా ఇవ్వలేదు. అంటే 1993 వరకు ఇవ్వలేదు అనగా 43 ఏళ్ల వరకు ఓబీసీ హోదా ఇవ్వలేదు. అంటే దళిత ముస్లిం కులాలకు ఎంత అన్యాయం జరిగిందో తెలుస్తున్నది.ఆ తరువాత 1956 లో దళిత సిక్కు కులాలకు, 1990 లో దళిత బౌద్ధ కులాలకు "మూ జభాన్ ఓటు" ద్వారా తొలగించిన ఎస్సి హోదా తిరిగి కల్పించినారు. కాని దళిత ముస్లిం కులాలకు, దళిత క్రైస్తవ కులాలకు జస్టిస్ సచ్చార్ కమిటీ నివేదిక పేజీ 192 %ఉ% 193, జస్టిస్ రంగనాద్ మిశ్రా కమిషన్ సిఫారసులు పేజీ 163 %ఉ% 164, అదేవిదంగా 25-08-2009న ఆనాటి ఉమ్మడి రాష్ట్ర అసెంబ్లీ ఏకగ్రీవ తీర్మాన సిఫారసులు మరియు మొత్తం 18 రాష్ట్ర అసెంబ్లీల్లో తొలగించిన ఎస్సి హోదాను దళిత క్రైస్తవ కులాలకు, దళిత ముస్లిం కులాలకు తిరిగి కల్పించమని సిఫారసులు చేసి తీర్మానాలు చేసినా నేటివరకు ఆనాటి కాంగ్రెస్ కేంద్ర ప్రభుత్వం 2014 వరకు కాల యాపన చేసి కల్పించ లేదు. ఇటు బిజెపి ప్రభుత్వం కూడా కల్పించలేదు. దీనిమీద దళిత ముస్లిం కులాలు, దళిత క్రైస్తవ కులాలు చేస్తున్న పోరాటానికి మా మంద కృష్ణ మాదిగ సోదరులు" సంపూర్ణ మద్దతు ఇస్తూ, తాను సారద్యం వహిస్తూ ముందుండి మా ఉద్యమాన్ని నడిపించాలని, నడిపిస్తారని నమ్ముతున్నాము.

## జిల్లా పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో జనవరి 26 గణతంత్ర దినోత్సవ వేడుకలు.

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్. ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిది**






శనివారం కలెక్టర్ సమావేశాల్లో వివిధ శాఖల అధికారులతో జనవరి 26 గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహణపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కలెక్టరేట్లో యధావిధిగా జెండా ఎగరవేయడం ఉంటుందని, జిల్లా పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో జరుపుకునే జనవరి 26 రిపబ్లిక్ డే అత్యంత వైభవంగా నిర్వహించాలని , ప్రభుత్వ ఆదేశాలు మేరకు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా లబ్ధిదారులకు అందించే విషయంపై సిద్ధంగా ఉండాలన్నారు, సమగ్ర సమాచారంతో రిపబ్లిక్ డే ఇన్విటేషన్ కార్డ్స్ తయారు చేయాలని కలెక్టరేట్ ఏవో ను ఆదేశించారు శాఖల వారీగా చాపట్టబోయే కార్యక్రమాలపై కార్యాచరణ ముమ్మరం చేయాలన్నారు త్రాగునీరు, శానిటేషన్ , మున్సిపల్ కమిషనర్ చర్యలు చేపట్టాలన్నారు ముఖ్య ప్రణాళికాధికారి, జిల్లా పౌర సంబంధాల అధికారి సమన్వయంతో ప్రభుత్వం ఆరు గ్యారెంటీ పథకాల పై ప్రాధాన్యతనిస్తూ , నూతన పథకాలు ఆమలను పరిగణలోకి తీసుకోవడంతో పాటు శాఖల వారి సమగ్ర సమాచారం తో ముఖ్యఅతిథిల ప్రసంగం తయారు చేయాలన్నారు, వైద్య ఆరోగ్యశాఖ ద్వారా 108 అంబులెన్స్ సిద్ధం చేసుకోవడంతో పాటు హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేయాలన్నారు, జిల్లా విద్యాశాఖ, ఆరోగ్య, ఆర్టీసీ శకటాలు ఏర్పాటు చేసేందుకు సిద్ధంగా ఉండాలన్నారు, జిల్లా విద్యాశాఖ ద్వారా సాంస్కృతిక ప్రదర్శన నిర్వహించడానికి ముఖ్య అతిథులను, ప్రజలను మెప్పించే విధంగా సరికొత్త ప్రదర్శనలు చేయాలన్నారు, సైబర్ నేరగాళ్లు, రోడ్డు ప్రమాదాలు యువత మొబైల్ ఫోన్స్ , ఇంస్టాగ్రామ్ వాడకం ఈ అంశాలను పరిగణలోకి తీసుకుని వారిలో చైతన్యం వచ్చే దిశగా సంబంధిత శాఖల ద్వారా స్క్రిప్ట్ నాటకం రూపంలో చూపించాలన్నారు, ఉత్తమ సేవలందించిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాల అందించే విషయంలో ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు చేరవేయడంలో ఆర్థిక అభివృద్ధి, సామాజిక అభివృద్ధి, సుపరిపాలన, విధుల యందు చిత్తశుద్ధి సంబంధిత అంశాలలో ప్రథమ స్థానంలో ఉన్న ఉద్యోగులను మాత్రమే ఎంపిక చేయాలన్నారు, అగ్నిమాపక శాఖ , పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన పెంపొందించే కార్యక్రమాలు చేయాలన్నారు, షెడ్యూల్ ప్రకారం కార్యక్రమాలు జరుగుతాయని వివరించారు ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిఆర్ఓ భుజంగరావు, ఆర్డీవో రమాదేవి, సంబంధిత ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా చైర్మన్ జన్మదిన వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్ చౌటుప్పల్





మున్సిపల్ చైర్ పర్సన్ వెన్ రెడ్డి రాజు జన్మదిన వేడుకలను పురస్కరించుకొని పురపాలక సంఘ కార్యాలయ ఆవరణలో ఆయన అభిమానులు పెద్ద ఎత్తున ఘనంగా నిర్వహించడం జరిగినది. చైర్ పర్సన్ జన్మదినమును పురస్కరించుకొని ఆయన అభిమానులు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగినది. చైర్మన్ జన్మదిన వేడుకలను ప్రతి ఒక్క పురపాలక సంఘ కార్మికునికి ఉండాలనే ఆలోచనతో వారికి అందరికీ దుస్తులు పంపిణీ చేయడం జరిగినది. అలాగే గడిచిన ఐదేళ్ల కాలంలో చైర్ పర్సన్ పనితీరుపై సర్వాత్ర అభినందనలు చేయుచు వారు ఉన్నత శిఖరాలను అధిరోహించి భవిష్యత్తులో వచ్చే ప్రతి పుట్టినరోజుని ప్రజలతో జరుపుకునేలా దేవుడు దీవించాలని అందరూ ముక్తకంఠంతో శుభాశీస్సులు తెలియజేశారు .ఇట్టి కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు బండమీది మల్లేశం అంతటి విజయ బాలరాజు పోలోజు వనజ అనిల్ కాసర్ల మంజుల శ్రీనివాస్ రెడ్డి దండ హిమబిందు అరుణ్ బొడిగ అరుణ బాలకృష్ణ తాడూరు శిరీష పరమేష్ చందగల విజయ సతీష్ కుబు నర్సమ్మ వెంకటయ్య గోపగోని లక్ష్మణ్ కామిశెట్టి శైలజ భాస్కర్ ఎండి బాబా షరీఫ్ పలు పార్టీల రాజకీయ ప్రముఖులు వ్యాపారవేత్తలు యువజన సంఘాలు మహిళా సంఘాలు పారిశుద్ధ్య కార్మికులు పురపాలక సంఘ సిబ్బంది మరియు తదితరులు పాల్గొనడం జరిగినది.

# భవిష్యత్తు అంతా విజ్ఞానంపైనే ఆధారం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిధి)



శనివారం కలెక్టరేట్ కార్యాలయంలో ఈ నెల 7 నుండి 9 వరకు జరిగిన రాష్ట్రస్థాయి విజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొని దక్షిణ భారత స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపికైన విద్యార్థులను కలెక్టర్ అభినంధించారు ఈ సందర్భంగా,జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. భవిష్యత్తు మొత్తం విజ్ఞానం మీదే ఆధారపడి ఉందని, వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపిక కావడం గర్వకారణం అని తెలిపారు విద్యార్థినీ,విద్యార్థులకు ఎంతో ప్రయోజికంగా ఎదగాలన్నారు,ఇదీ స్ఫూర్తితో ఈ నెల 21 నుండి 25 వరకు పుదుచ్చేరిలో జరిగే దక్షిణ భారత స్థాయి ప్రదర్శనలో రాణించి జిల్లాను మంచి పేరు తేవాలని సూచించారు,ఈ కార్య క్రమంలో విద్యాధికారి రాధాకిషన్, సైన్స్ అధికారి అభవురి రాజిరెడ్డి %ూఎశీ% సుదర్శన మూర్తి పాల్గొన్నారు ఎంపికైన వారు1) శివ చైతన్య జిల్లా పరిషత్ హై స్కూల్ లింగాయపల్లి చీకోడ్ 2) అంజన్యశ్రీ మనూష గీత హై స్కూల్ మంబోజి పల్లి మెదక్ 3 యుమన్, గీతా స్కూల్ మెదక్.

# శ్రీధర్ రెడ్డి హత్య కేసు పై బిజెపి ధర్నా


ప్రజా గొంతుక న్యూస్/చిన్నంబావి ప్రతినిధి/జనవరి 18:-



:-మండలం నడిబొడ్డున కన్వెర్ర చేసిన బిజెపి పార్టీ మరియు అఖిలపక్షం:-బొడ్డు శ్రీధర్ రెడ్డి కుటుంబ సభ్యులు చిన్నంబావి మండలం లోని లక్షింపల్లి గ్రామానికి చెందిన టిఆర్ఎస్ పార్టీ నాయకుడు బొడ్డు శ్రీధర్ రెడ్డి ని హత్య చేసి సంవత్సరం అవుతున్న ఇంతవరకు నిందితులను పట్టుకోని అసమర్ధ ప్రభుత్వం శ్రీధర్ రెడ్డి ని హత్య చేసిన వారు ఎవరో తెలిసిన కూడా అధికార పార్టీ నాయకుడి అండ తో ఏథేచ్ఛగా తిరుగుతున్న నిందితులపై ఎఫ్ఐఆర్ అయినా కూడా నిందితులను అరెస్టు చేయని వైనం కాంగ్రెస్ ప్రభుత్వంది అనీ నిజమైన నిందితులను అరెస్టు చేయకుండా అదే గ్రామంలో ఉండే అమాయకులను చిత్రహింసలకు గురి చేస్తున్న దారుణమైన పరిస్థితి అనీ చిన్నంబావి మండల కేంద్రంలోని వాల్మీకి చౌరస్తాలో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో టిఆర్ఎస్ పార్టీ నాయకుడు బొడ్డు శ్రీధర్ రెడ్డి హత్య చేసిన దుండగులను అతి త్వరలో అరెస్టు చేసి చూపాలని బిజెపి పార్టీ ఇన్చార్జి ఎల్లేని సుధాకర్ రావు, ధర్నా లో మాట్లాడారు.ఇప్పటికే శ్రీధర్ రెడ్డి హత్య నిందితులకు వంటపడుతున్న అధికారులు, కాంగ్రెస్ పార్టీ సంవత్సర కాలంగా పట్టించుకోలేదంటే, ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి సిగ్గుచేటు అనీ అరెస్టు చేయించకపోతే సీఎం రేవంత్ రెడ్డి, తక్షణమే పదవికి రాజీనామా చేయాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ జిల్లా ఇన్చార్జి ఎల్లేని సుధాకర్ రావు, ధారాసింగ్, చిన్నంబావి మండల అధ్యక్షుడు జగ్గారి శ్రీధర్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ, మాజీ ప్రజా ప్రతినిధులు,అఖిలపక్ష పార్టీల నాయకులు, కార్యకర్తలు, వివిధ మండలాల అధ్యక్షులు, బిజెపి పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# తలసేమియా చిన్నారికి చిన్నారికి సకాలంలో ఓ పాజిటివ్ రక్తం అందజేత...

ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు...
ప్రజాగొంతుక న్యూస్. ప్రతినిధి. కామారెడ్డి. కరుణాకర్.18/06/25.






తలసేమియా చిన్నారికి చిన్నారికి సకాలంలో ఓ పాజిటివ్ రక్తం అందజేత...ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు...కామారెడ్డి జిల్లాకి జుక్కల్ మండలానికి చెందిన ఓంకార్ 10 సంవత్సరాల బాలుడు తల సేమియాలతో బాధపడుతూ వారికి కావలసిన ఓ పాజిటివ్ రక్తాన్ని ఐవిఎఫ్ యువజన విభాగం జగద్గిరిగుట్ట అధ్యక్షులు కాపర్తి నాగరాజు సాహరంతో తలసేమియా సికిల్ సెల్ సొసైటీలో పటోళ్ల రాజేందర్ రెడ్డి ఓ పాజిటివ్ రక్తాన్ని ఈరోజు అందజేయడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారులకు 20 రోజులకు ఒక యూనిట్ రక్తం అవసరం ఉంటుందని అలాంటి చిన్నారులకు కావలసిన రక్తాన్ని అందజేయడానికి ఎల్లవేళలా సిద్ధంగా ఉన్నామని అన్నారు.రక్తదానానికి ముందుకు వచ్చిన పటోళ్ల రాజేందర్ రెడ్డికి ఐవిఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా అభినందనలు తెలియజేశారు. రక్తదానం చేయాలనుకున్నవారు వారి యొక్క వివరాలను 9492874006 కి తెలియజేయలని అన్నారు.కామారెడ్డి జిల్లాకి జుక్కల్ మండలానికి చెందిన ఓంకార్ 10 సంవత్సరాల బాలుడు తల సేమియాలతో బాధపడుతూ వారికి కావలసిన ఓ పాజిటివ్ రక్తాన్ని ఐవిఎఫ్ యువజన విభాగం జగద్గిరిగుట్ట అధ్యక్షులు కాపర్తి నాగరాజు సాహరంతో తలసేమియా సికిల్ సెల్ సొసైటీలో పటోళ్ల రాజేందర్ రెడ్డి ఓ పాజిటివ్ రక్తాన్ని ఈరోజు అందజేయడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారులకు 20 రోజులకు ఒక యూనిట్ రక్తం అవసరం ఉంటుందని అలాంటి చిన్నారులకు కావలసిన రక్తాన్ని అందజేయడానికి ఎల్లవేళలా సిద్ధంగా ఉన్నామని అన్నారు.రక్తదానానికి ముందుకు వచ్చిన పటోళ్ల రాజేందర్ రెడ్డికి ఐవిఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా అభినందనలు తెలియజేశారు. రక్తదానం చేయాలనుకున్నవారు వారి యొక్క వివరాలను 9492874006 కి తెలియజేయలని అన్నారు.

# తెలుగు జాతి కీర్తిని ప్రపంచం నలుమూల చాటిన నందమూరి తారక రామరావు

శేరిలింగంపల్లి ప్రతినిది, జనవరి 18 (ప్రజాగొంతుక):



తెలుగు జాతి కీర్తిని ప్రపంచం నలుమూల చాటిన తెలుగు వెలుగు నందమూరి తారక రామరావు అని శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్,కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ,టిడిపి పొలిటీబ్యూరో సభ్యులు,ఎన్టీఆర్ లిటరేచర్ కమిటీ చైర్మన్ టిడి జనార్ధన్ నర్సింహ రెడ్డి లు అన్నారు. టీడీపీ వ్యవస్థాపకుడు,దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ వర్ధంతిని పురస్కరించుకుని మియపూర్ డివిజన్ పరిధిలోని మియపూర్ మెట్రో డిపో రోడ్డులోని త్రివేణి సర్కిల్ హుడా మయూరి నగర్ ఎన్టీఆర్ విగ్రహం వద్ద పూలమాలలు వేసి వారు ఘనంగా %అ%నివాళు లర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగు భాషకు,తెలుగు వారికి ఓ గుర్తింపు తీసుకొచ్చిన మహానాయకుడు ఎన్టీఆర్ గారు అని,నటుడిగా ప్రస్థానం మొదలుపెట్టి టాప్ హీరోగా తెలుగు సినీ పరిశ్రమను ఏలి అనంతరం ప్రజలకోసం రాజకీయాల్లోకి వచ్చి వారి సమస్యలు తెలుసుకొని సీఎంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని పరిపాలించి ఎంతోమందికి దైవంలా నిలిచారు,ఆయన మరణించి కొన్ని సంవత్సరాలు అవుతున్నా ఇప్పటికి ఆయన్ని తలుచుకుంటున్నామంటే ఆయన సాధించిన విజయాలు,చేసిన మంచి పనులు అలాంటివి అని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు కూన సత్యం గౌడ్,బలింగ్ యాదగిరి గౌడ్,ఉరిటి వెంకట్ రావు,మన్నెపల్లి సాంబశివరావు,కావూరి ప్రసాద్,నాగేశ్వరరావు,కనకమామిడి నరేందర్ గౌడ్,కొడాలి శ్రీధర్,రాజేష్,నల్లమల రమేష్,వేమూరి సాంబశివరావు,యాలమంచి ఉదయ్,రవి కుమార్ గౌడ్,తలూరి రమేష్,ఎస్ఆరకె చౌదరి,కావూరి వినయ్,శశికాంత్,శివ,స్వరూప్,కావూరి మధు' సురేష్,ఆనంద రావు,రాము,వాసు,నర్సింహ రావు,వంశీ,ప్రభాకర్ రావు,భరత్,శివనంద్ రెడ్డి,సురేష్,వెంకటేష్,లక్ష్మీ నారాయణ రావు తదితరులు పాల్గొన్నారు.

# సర్వమత సమ్మేళనానికి జానపహాడ్ దర్గా ప్రతీక

సంతాన ప్రాప్తి కోసం సైదులుకు మొక్కులు 400 ఏళ్ళ నాటి ప్రాశస్త్యంతో విరాజిల్లుతున్న దర్గాసఫాయిబావి నీరు సర్వరోగ నివారణకు మందు వాడపల్లి రాజు పర్యటనతో వెలుగులోకీ వచ్చిన స్థలపురాణం2001 లో దర్గా విస్తరణ ఈ నెల 23,24,25 లలో ఉర్సు ఉత్సవాలుఆదివారం రోజున ఉర్సు ఉత్సవాలను సమీక్షించ నున్న మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిదర్గా అభివృద్ధి పై మంత్రి ఉత్తమ్ మార్క్ప్రజా గొంతుక న్యూస్ హుజూర్నగర్ జనవరి 18



సర్వమత సమ్మేళనానికి ప్రతీకగా నిలిచిన సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గం లోని జానపహాడ్ దర్గా ఉర్సు ఉత్సవాలు ఈ నెల 23,24,25 లలో ఏర్పాటుకు రంగం సిద్ధమైందిఇక్కడ జరిగే ఉర్సు ఉత్సవాలకులక్షలాది మంది భక్తులు సందర్శించనున్న నేపథ్యంలో ఏర్పాట్లను పరిశీలించేందుకు గాను స్థానిక శాసనసభ్యులు రాష్ట్ర నీటిపారుదల,పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదివారం జాన్ పహాడ్ దర్గాను సందర్శించనున్నారు400 ఏళ్ల నాటి జానపహాడ్ దర్గా ప్రాశస్త్యం కాపాడేందుకు గాను హుజూర్ నగర్ నుండి వరుసగా మూడు సార్లు శాసనసభ్యుడిగా ఎన్నికయి,అటు ఉమ్మడి రాష్ట్రంలో ఇటు ప్రత్యేక తెలంగాణా రాష్ట్రంలో మంత్రిగా విధులు నిర్వర్తిస్తున్న మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అవిరళ కృషి చేస్తున్నారు.అందులో బాగంగా ఉమ్మడి రాష్ట్రంలో మంత్రిగా ఉన్నప్పుడు 60 లక్షల నియోజకవర్గ అవృద్ధి నిధులను దర్గా అభివృద్ధి పనులకు కేటాయించారుఈ నిధులతో తో సందల్ ఖాన(గంధం సత్రం)నిర్మాణం, యాత్రికుల వసతి గృహాల నిర్మాణం,ఐదు వాటర్ ట్యాన్క్ ల ఏర్పాటు,స్పాట్ హౌస్ సి.సి ఫ్లోరింగ్ తో కలిపి,మసీదు షెడ్ నిర్మాణంతో పాటు గెస్ట్ హౌస్,దర్గా లోపటి క్యూ లైన్ స్టాండ్ లను ఏర్పాటు చేశారు.అంతే గాకుండా తిరిగి తెలంగాణా రాష్ట్రంలో మంత్రిగా బాధ్యతలు చేపట్టిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తాజాగా దర్గా అభివృద్ధి కోసం కోటి 11 లక్షల రూపాయలను మంజూరు చేసి దర్గా పై తనకున్న మమకారాన్ని చాటుకున్నారు ఈ నిధులతో సందల్ ఖానా గంధం సత్రం దగ్గర డ్రైనేజీ, బాత్ రూమ్ లు,మసీదు దగ్గర షెడ్లు,దర్గా దగ్గర రెండు బోర్ మోటార్లు,దర్గా చుట్టూ,దర్గా ముందు సి.సి.రోడ్లు,సందల్ ఖానా (గంధపు సత్రం) దగ్గర సి.సి.ఫ్లోరింగ్, మసీదు దగ్గర సి.సి రోడ్లతో పాటు డ్రైనేజీ నిర్మాణపు పనులు,సందల్ ఖానా బావి దగ్గర నుండి డ్రైనేజీ నిర్మాణపు పనులను చేపట్టారు ఇంతటి ప్రాశస్త్యం కలిగిన జానపహాడ్ దర్గా అభివృద్ధికి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అందిస్తున్న చేయుతను గుర్తించిన జానపహాడ్ సైదులు భక్తులు 400 ఏళ్ల కిందట దర్గా ఉత్సవాలను ప్రారంభించిన శేషారెడ్డిని గుర్తుకుతెచ్చుకుంటున్నారు.ఒక్క మాటలో చెప్పాలి అంటే జానపహాడ్ ప్రాశస్త్యం గుర్తించి అక్కడ 400 ఏళ్ల కిందట దివంగత శేషారెడ్డి ఉర్సు ఉత్సావాలను ప్రారంభిస్తే ఆ ఉర్సు ఉత్సవాల పరంపరను కొనసాగించడంతో పాటు దర్గా అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయిస్తూ ఉర్సు ఉత్సవాలకు తరలి వచ్చే భక్తుల సౌకర్యార్థం వసతులు సమకూరుస్తున్న మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దర్గా అభివృద్ధిపై కెప్టెన్ మార్క్ వేసుకున్నారనే చెప్పుకోవలసి ఉంటుంది.

# వేదాంత భజన మందిరంలో

ఘనంగా గోదాదేవి రంగనాథ స్వామి కళ్యాణ మహోత్సవం ప్రజా గొంతుక న్యూస్,(జనవరి18) సూర్యాపేట:





సూర్యాపేట జిల్లా కేంద్రంలోని బొడ్రాయి బజార్ నందు వేదాంత భజన మందిరంలో శనివారం గోదాదేవి రంగనాథ స్వామి కళ్యాణం, సీతారామచంద్ర మాస కళ్యాణ, మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. గోదాదేవి రంగనాథ కళ్యాణ మహోత్సవం సందర్భంగా స్వామివారికి పంచామృత అభిషేకం, స్వామివారికి పట్టు వస్త్రాలు దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో సమర్పించారు. వేద మంత్రోచ్ఛరణలు, సాంప్రదాయ పద్ధతిలో శాస్త్రోస్తకంగా దేవాలయ అర్చకులు ధరూరి సింగరాచార్యులు, రాఘవాచార్యులు, రామానుజా చార్యులు, ఆధ్వర్యంలో పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అనంతరం దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేదాంత భజన మందిరం దేవాలయ కమిటీ అధ్యక్షుడు రాచర్ల వెంకటేశ్వర్లు, కార్యదర్శి నకిరేకంటి నాగరాజు, కోశాధికారి సోమ అశోక్, సోమ సుమన్, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు వెంపటి సురేష్, బోనగిరి వెంకటేశ్వర్లు, శంకర్, దంతాల సందీప్, అంతటి వెంకటేష్, వీరవెల్లి రామ్మూర్తి, ఓరుగంటి చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.



# రమేష్ కుటుంబ సభ్యులను పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు క్యామ మల్లేష్

ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్

యాదాద్రి భువనగిరి జిల్లా నారాయణపురం మండలం సర్వేల్ గ్రామం బిఆర్ఎస్వి మునుగోడు నియోజకవర్గం అధ్యక్షులు నలపరాజు రమేష్ తండ్రి నలపరాజు సహదేవ ఇటీవల గుండెపోటుతో మరణించడం జరిగింది.వారి నివాసం సర్వేల్ గ్రామానికి వెల్లి కుటుంబ సభ్యులను పరామర్శించిన భువనగిరి పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ క్యామ మల్లేష్.

# నైట్ వాచ్ ఉమెన్ పోస్ట్ కు దరఖాస్తుల ఆహ్వానం

ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు

మండల కేంద్రంలోని కస్తూర్బా బాలికల విద్యాలయంలో ఖాళీగా ఉన్న నైట్ వాచ్ ఉమెన్ పోస్ట్ కు అర్హత గల మహిళ అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని మండల విద్యాధికారి నోముల యాదగిరి ఒక ప్రకటనలో తెలిపారు 18 నుంచి 40 ఏళ్ల వయసు 10వ తరగతి ఉత్తీర్ణత స్థానికులై సెక్యూరిటీలో అనుభవం గల మహిళా అభ్యర్థులు ఈనెల 21వ తేదీలో మండల విద్యా వనరుల కేంద్రంలో దరఖాస్తులు అందజేయాలని కోరారు



# ఏఎంఆర్పి కాలువలో గుర్తు తెలియని శవం లభ్యం..

ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు...

మండల కేంద్రం సమీపంలోని వద్ది రెడ్డిగూడెం గ్రామ సమీపంలో ఎమ్మార్పీ ప్రధాన కాలువలో శనివారం గుర్తు తెలియని మగ వ్యక్తి శవం లభించినట్లు కొండమల్లేపల్లి సిఐ ధనుంజయ గౌడ్ ఎస్ఐ పసుపులేటి మధు తెలిపారు కాలువ కంపచెట్లకు అడ్డుకొని తేలుతున్న శవాన్ని గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వగా శవాన్ని బయటకు తీసి విచారణ జరుపుకున్నట్లు తెలిపారు ఇతని వయస్సు 40 సంవత్సరాలు పైబడి ఉంటుందని ఎవరైనా ఇటీవల కనిపించకుండా పోతే ఆ వివరాలను తమకు తెలియజేయాలని కోరారు పోన్ నెంబర్లు 8712670157,8712670228,8712670207,8712670227 సమాచారం ఇవ్వాలని కోరారు

# ఆరోగ్యమేమహాభాగ్యం అన్నారు పెద్దలు

యువత దేహదారుఢ్యం పైన దృష్టి పెట్టాలియువత ప్రతిరోజు ఏదో ఒక క్రీడను అలవాటు చేసుకోవాలి గ్రామాలలో క్రీడలను ప్రోత్సహించాలి కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి


ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్

సంస్థాన్ నారాయణపూర్ మండల కేంద్రంలో సంస్థాన్ నారాయణపూర్ ప్రీమియర్ లీగ్ 2025 (సీజన్ 4) క్రికెట్ క్రీడా పోటీల బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డిఫైనల్ మ్యాచ్ తిలకించి గెలిచిన క్రీడాకారులకు అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా యువతకు ఫిట్నెస్ చాలా ముఖ్యమని దానికోసం ప్రతిరోజు వ్యాయామం చేయాలన్నారు. వ్యాయామం వల్ల లంగ్స్ కెపాసిటీ పెరుగుతుందని, క్రీడల వల్ల శారీరక దారిద్యంతో పాటు మానసిక ఉల్లాసం పెరుగుతుందని అన్నారు.గ్రామాలలో క్రీడలను ప్రోత్సహించాలని దానికోసం కావాల్సిన మౌలిక సదుపాయాలు కల్పించే బాధ్యత మేము తీసుకుంటామని తెలిపారు.గెలిచిన పుట్టపాక క్రీడాకారులకు, పోలీస్ క్రీడాకారులకు బహుమతుల ప్రధానోత్సవం చేశారు..




# అధికారులు ప్రతి గ్రామం లో పర్యటించాలి..అదనపు కలెక్టర్ వేణు

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి:



ఓదెల మండలం కేంద్రం లో జరుగుతున్న నాలుగు పథకాల లబ్ధిదారుల సర్వే కార్యక్రమాన్ని జిల్లా అదనపు కలెక్టర్ దాసరి వేణు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,, అధికారులు సర్వే ని నిర్ధిష్ట సమయం లో పూర్తి చేయాలన్నారు. సర్వే అధికారులు ప్రతి గ్రామం లో పర్యటించి అర్హత గల లబ్ధిదారులను గుర్తించాలి అని అన్నారు. ఇందుర్తి శివారు పరిధి లో కొంత సాగు కి యోగ్యం కాని భూములు గుర్తించడం జరిగింది అని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమం లో తహసీల్దార్ యాకన్న మండల వ్యవసాయ అధికారి భాస్కర్ వ్యవసాయ విస్తీర్ణ అధికారులు కిరణ్ సంధ్య డిప్యూటీ తహసీల్దార్ సర్వే బృందం అధికారులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన తెలుగుదేశం పార్టీ నాయకులు

ప్రజా గొంతుక న్యూస్ హుజూర్నగర్ జనవరి 18



మాజీ ముఖ్యమంత్రి, తెలుగు సినిమా ఇండస్ట్రీ నట కిరీటి తెలుగు జాతి ఆణిముత్యం తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు 29 వ వర్ధంతి సందర్భంగా సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ పట్టణంలోని టౌన్ హాల్ నందు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో షేక్ అలీ,మంజునాథ శ్రీనివాస్,బెల్లంకొండ రామ జోగి,ఎలక వెంకటేశ్వర్లు, కొమ్మరాజు అంజి, నేలపట్ల అంజయ్య గౌడ్,ఆవులపాటి శ్రీను,సత్యనారాయణ చౌదరి, దొంతగాని సోములు, ఐల వెంకన్న గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీ సమన్వయ కర్త పబ్బు రాజుగౌడ్ జన్మదిన వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్



మునుగోడు కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త పబ్బు రాజు గౌడ్ జన్మదినం సందర్భంగా చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని శివాలయంలో చౌటుప్పల్ మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు బత్తుల విప్లవ్ కుమార్ గౌడ్, శ్రీ మల్లికార్జున స్వామి భ్రమరాంబిక దేవి లకు ప్రత్యేక పూజలు నిర్వహించి శివ స్వాములకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమంలో చౌటుప్పల్ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు మోగుదాల రమేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తొర్పునూరి రవి గౌడ్,మలిగే మల్లేష్ గౌడ్, బొబ్బిళ్ళ రాజేందర్, పబ్బు శ్రీకాంత్, లింగస్వామి, నాగరాజు గౌడ్ , మహేష్, బాలగోని శ్రీకాంత్, సాయి, శ్రీశైలం, పాల్గొన్నారు.

# లక్ష డబ్బులు వేల గొంతుల ప్రదర్శన

ప్రజా గొంతుక న్యూస్ /వరంగల్ జిల్లా ప్రతినిధి

(నవీన్):మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ గారి పిలుపుమేర ఫిబ్రవరి 7న జరుగు లక్ష డప్పులు వేల గొంతు గల ప్రదర్శనకు కిలో వరంగల్ పెద్ద ఊరుసు గ్రామంలో ఎమ్మార్పీఎస్,ఎం ఎస్ పి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట రాజు మాదిగ ఆధ్వర్యంలోప్రచారం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో వృషా గ్రామ కుల పెద్దలు పాల్గొనడం జరిగింది మందా బాబురావు మాదిగ పోలేపాక జనార్ధన్ మాదిగ మైదాన్ సుదర్శన్. కలకోట్ల యాకూబ్ మాదిగ గద్దల కుమార్ మాదిగ కలకోట్ల కోరనేయులు మాదిగ పోలేపాక ఎల్లయ్య మాదిగ ఈదుల బిక్షపతి మాదిగ మంద మల్లికార్జున్ మాదిగ గబ్బెట పొందాలు మాదిగ తదితరులు పాల్గొన్నారు



# కుల,మత,ప్రాంతాలకు అతీతంగా ప్రతీ తెలుగోడి గుండెల్లో గుడి కట్టుకున్న మహనీయుడు ఎన్టీఆర్

దేప శ్యాంసుందర్ ముదిరాజ్



ఈరోజు స్వర్గీయ నందమూరి తారకరామారావు గారి 29 వ వర్ధంతి పురస్కరించుకుని నందమూరి యువసేన నాయకులు మాజీ వార్డు మెంబర్ దేప శ్యాం సుందర్ ముదిరాజ్ తన నివాసంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుజాతికి,తెలుగుభాషకు దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చిన వ్యక్తి తెలుగువారి ఆత్మగౌరవం,కోసం కృషి చేసిన మహనీయులు ఎన్టీఆర్ అనేది ఒక పేరు కాదు ప్రభంజనం.అదొక సంచలనం. తెలుగువాడి విశ్వరూపం.వెండితెరపై రారాజుగా వెలుగొందారు,మహానాయకుడిగా రాణించారని గుర్తు చేశారు నివాళులు అర్పించిన వారిలో సిలివేరు బిక్షపతి,రాచర్ల ఈశ్వర్,గుండ్ల లింగస్వామి,సత్యబోయిన మల్లేష్ తదితరులు పాల్గొన్నారు

# లక్ష డబ్బులు వేల గొంతుల ప్రదర్శన

ప్రజా గొంతుక న్యూస్ /వరంగల్ జిల్లా ప్రతినిధి(



నవీన్):మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ గారి పిలుపుమేర ఫిబ్రవరి 7న జరుగు లక్ష డప్పులు వేల గొంతు గల ప్రదర్శనకు కిలో వరంగల్ పెద్ద ఊరుసు గ్రామంలో ఎమ్మార్పీఎస్,ఎం ఎస్ పి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట రాజు మాదిగ ఆధ్వర్యంలోప్రచారం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో వృషా గ్రామ కుల పెద్దలు పాల్గొనడం జరిగింది మందా బాబురావు మాదిగ పోలేపాక జనార్ధన్ మాదిగ మైదాన్ సుదర్శన్. కలకోట్ల యాకూబ్ మాదిగ గద్దల కుమార్ మాదిగ కలకోట్ల కోరనేయులు మాదిగ పోలేపాక ఎల్లయ్య మాదిగ ఈదుల బిక్షపతి మాదిగ మంద మల్లికార్జున్ మాదిగ గబ్బెట పొందాలు మాదిగ తదితరులు పాల్గొన్నారు

# చట్టాల పై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి.. .సివిల్ జడ్జి దుర్గం గణేష్

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి:




ఓదెల మండలం కనగర్తి గ్రామం లోని ప్రభుత్వ హై స్కూల్ లో శనివారం జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సు లో మాట్లాడుతూ,, ప్రతి విద్యార్థి చట్టలపై అవగాహన నేర్చుకొని నేర రహిత సమాజం కోసం కృషి చేస్తూ, సెల్ ఫోన్ కి గంజాయికి , హుక్కకి , సిగరెట్లకి , మద్యం కు దూరంగా ఉంటూ,మంచి ఉన్నత విలువల గల విద్యార్థులు గా తయారై దేశం అభివృద్ధి లో పలుపంచుకోవాలని కోరారు.ఈ కార్యక్రమం లో సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ శంకరయ్య మండల విద్య అధికారి రమేష్, సుల్తానాబాద్ బార్ అధ్యక్షులు పడాల శ్రీరాములు,ప్రధాన కార్యదర్శి రమేష్,ఏ జి పి ఆంజనేయులు న్యాయవాదులు భూమయ్య,ఏఎస్ఐ వీరాస్వామి, శివకృష్ణ,నర్సయ్య,రాజు,తిరుపతి ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు,

# ముత్యాలమ్మ అమ్మవారికి గరగ అందజేత

ప్రజా గొంతుక ప్రతినిధి/ దుమ్ముగూడెం:

దుమ్ముగూడెం శ్రీ ముత్యాలమ్మ అమ్మవారికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, పల్నాడు జిల్లా, నరసరావుపేట గ్రామ వాస్తవ్యులు ఆలంపల్లి. వెంకటరత్నం, వారి కుమార్తె రూపవతి ఇత్తడిగరగెను ఆలయ కమిటీ చైర్మన్ చుక్క గణేష్ రెడ్డికి శనివారం అందజేశారు. ఆలంపల్లి వెంకటరత్నం తల్లిదండ్రులు కొత్తూరి. ఆదినారాయణ వారి శ్రీమతి పుల్లమ్మ పూర్వ దుమ్ముగూడెం వాస్తవ్యులు కావడంతో వారి జ్ఞాపకార్థం అమ్మవారికి గరగను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ చుక్క గణేష్ రెడ్డి వారికి ఆలయ మర్యాదలతో సాదర స్వాగతం పలికి గరగను అందుకొని అమ్మవారి ముందు ఉంచారు.





# శ్రీ సాయి కంటి ఆసుపత్రి సేవలను సద్వినియోగం చేసుకోవాలి

శ్రీ సాయి కంటి ఆసుపత్రిని ప్రారంభించిన ఎఎస్పీ నాగేశ్వర్ రావు, ఆర్డీఓ వేణు మాధవ్

ప్రజా గొంతుక న్యూస్, (జనవరి 18) సూర్యాపేట:

జిల్లా కేంద్రంలో అపారమైన అనుభవం కలిగిన డాక్టర్ సల్వాది రమేష్ కుమార్ సారధ్యంలో నూతనంగా హైటెక్ బస్టాండ్ సమీపంలో శ్రీ సాయి సేవా సమితి ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ సాయి కంటి ఆసుపత్రి సేవలను సూర్యాపేట పట్టణ పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎఎస్పీ నాగేశ్వర్రావు, ఆర్డీఓ వేణుమాదవ్ లు అన్నారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని హైటెక్ బస్టాండ్ సమీపంలో ఏర్పాటు చేసిన శ్రీ సాయి కంటి ఆసుపత్రిని వారు ప్రారంభించి మాట్లాడారు. నిర్వాహకులు డాక్టర్ రమేష్ కుమార్ మాట్లాడుతూ తన అనుభవంలో 18వేల ఆపరేషన్లు చేసి ఎన్నో అవార్డులు అందుకున్నారని గుర్తు చేశారు. పేద ప్రజలకు సేవ చేయాలనే ఆలోచనతో ఈ ఆసుపత్రిని ప్రారంభించామని ప్రతి రోజు పేదలకు ఉచితంగా కంటి, రెటినా పరీక్షలు చేస్తానన్నారు. అనంతరం నిరుపేదలకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు, కంటి అద్దాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సల్వాది భావన విక్రమాదిత్య,సాయిరాం, చీదెటి వెంకట్రెడ్డి, మున్సిపల్ సీనియర్ అసిస్టెంట్ ఎస్.ఎస్.ఆర్.ప్రసాద్ తదితరులు ఉన్నారు.

# వృద్ధాశ్రమంలో ఘనంగా సమాచార హక్కు చట్టం సాధన కమిటీ రాష్ట్ర అధ్యక్షురాలు సూర స్రవంతి జన్మదిన వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్ /వరంగల్ జిల్లా/ ప్రతినిధి





హనుమకొండలో గల సహృదయ అనాధ వృద్ధాశ్రమంలో శనివారం రోజున సమాచార హక్కు చట్టం సాధన కమిటీ రాష్ట్ర అధ్యక్షురాలు సూర స్రవంతి పుట్టినరోజు సందర్భంగా సమాచార హక్కు చట్టం సాధన కమిటీ ఆధ్వర్యంలో సహృదయ అనాధ వృద్ధ ఆశ్రమంలో నివసిస్తున్న 78 మంది అనాధ వృద్ధులకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమమానికి ముఖ్య అతిదిగా సమాచార హక్కు చట్టం సాధన కమిటీ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్.చంటి ముదిరాజ్ గారు రావడం జరిగింది. ఈ సందర్భంగా సూర స్రవంతి కుటుంబ సభ్యులు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని ఆశ్రమంలోనీ వృద్ధుల సమక్షంలో కేక్ కట్ చేసి పుట్టిన రోజు వేడుకలు జరిపారు. ఈ కార్యక్రమంలో వృద్ధాశ్రమ నిర్వాహకులు మహమ్మద్ యకుబి చోటు, లక్ష్మి, ఉమ్మడి వరంగల్ జిల్లా మహిళా అధ్యక్షురాలు చెట్టిపల్లి దేవిక, వరంగల్ జిల్లా కన్వీనర్ కోడి విజయలత,బండారి రాజు,సౌరం అభిలాష్, కల్పన,సురేష్ పాల్గొన్నారు.

# తెలుగోడి గుండెల్లో గుడి కట్టుకున్న మహనీయుడు ఎన్టీఆర్

/దేప శ్యాంసుందర్ ముదిరాజ్ ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్



స్వర్గీయ నందమూరి తారకరామారావు గారి 29 వ వర్ధంతి పురస్కరించుకుని నందమూరి యువసేన నాయకులు మాజీ వార్డు మెంబర్ దేప శ్యాం సుందర్ ముదిరాజ్ తన నివాసంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుజాతికి,తెలుగుభాషకు దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చిన వ్యక్తి తెలుగువారి ఆత్మగౌరవం,కోసం కృషి చేసిన మహనీయులు ఎన్టీఆర్ అనేది ఒక పేరు కాదు ప్రభంజనం.అదొక సంచలనం. తెలుగువాడి విశ్వరూపం.వెండితెరపై రారాజుగా వెలుగొందారు,మహానాయకుడిగా రాణించారని గుర్తు చేశారు నివాళులు అర్పించిన వారిలో సిలివేరు బిక్షపతి,రాచర్ల ఈశ్వర్,గుండ్ల లింగస్వామి,సత్యబోయిన మల్లేష్ తదితరులు పాల్గొన్నారు

# గ్రామసభల ద్వారా పథకాలకు తుది అర్హుల జాబితా ఎంపిక... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :



గ్రామ సభల ఆమోదం తోనే ప్రభుత్వం చేపట్టబోయే 4 కార్యక్రమాలకు తుది అర్హుల జాబితాను ఎంపిక చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాలకుర్తి మండలం జీడి నగర్ గ్రామంలో జరుగుతున్న రేషన్ కార్డ్, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా సర్వే పనులను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,పథకాలకు లబ్ధిదారుల ఎంపిక సర్వే త్వరగా పూర్తి చేసి గ్రామ సభలలో రైతు భరోసా, రేషన్ కార్డు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, వంటి పథకాల అర్హుల జాబితా వివరాలను ప్రదర్శించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.గ్రామసభల ఆమోదం తోనే తుది అర్హుల జాబితా రూపొందించడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. గ్రామాలలో వ్యవసాయ యోగ్యం కాని భూములను మాత్రమే రైతు భరోసా జాబితా నుంచి తొలగించాలని కలెక్టర్ అధికారులకు స్పష్టం చేశారు. 2023-24 సంవత్సరంలో ఉపాధి హామీ కింద 20 రోజులు పని చేసి ఎటువంటి భూమి లేని రైతు కూలీల కుటుంబాలను ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి ఎంపిక చేయాలని కలెక్టర్ సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద మొదటి దశలో అత్యంత పేదలకు అవకాశం ఇవ్వాలని కలెక్టర్ సూచించారు.రేషన్ కార్డులకు సంబంధించి ప్రతి ఇంటికి వెళ్లి కుటుంబ స్థితిగతులను పరిశీలించి అర్హులకు రేషన్ కార్డులు అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట తహసీల్దార్ జ్యోతి, ఎంపిడిఓ పూర్ణ చందర్ రావు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆసుపత్రిలో పారిశుధ్య నిర్వహణ పట్ల అప్రమత్తంగా ఉండాలి...జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

ఆసుపత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :






రామగుండం జనరల్ ఆస్పత్రిలో పారిశుధ్య నిర్వహణ పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రామగుండం జనరల్ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో రోగులకు అందుతున్న వైద్య సేవలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. రామగుండం వైద్య కళాశాల పరిధిలోని ఆసుపత్రిలో రోగులతో ఆసుపత్రి సిబ్బంది ప్రవర్తించే తీరు తదితర అంశాలపై కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఆసుపత్రిలోని లేబర్ రూమ్, ఎం.ఐ.సి.యూ, నూతనంగా నిర్మించిన బ్లాక్ లోనే మెడికల్ వార్డు, ఐసియూ లను కలెక్టర్ పరిశీలించి ఆసుపత్రిలో రోగులకు అందుతున్న సేవలు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో పారిశుధ్య నిర్వహణ పట్ల అసంతృప్తి వ్యక్తం చేసిన కలెక్టర్ మరింత మెరుగ్గా పారిశుధ్యం పనులు జరగాల్సిన అవసరం ఉందని, ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఆసుపత్రిలో వైద్యులు విధినిర్వహణ సమయంలో అందుబాటులో ఉండాలని, ఔట్ పేషెంట్ వచ్చే సమయంలో డాక్టర్ లు అందుబాటులో ఉండాలని అన్నారు. ఆసుపత్రిలో అవసరమైన ప్రజలకు శస్త్ర చికిత్సలను నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. అనంతరం ఆసుపత్రి సమీపంలో గల నర్సింగ్ కళాశాలను కలెక్టర్ సందర్శించి విద్యార్థులకు జరుగుతున్న తరగతుల వివరాలను ఆరా తీశారు. విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఎమ్.ఓ. డాక్టర్ రాజు, డా .రేణుకా ,డా. అశోక్ , నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రసూన, వైస్ ప్రిన్సిపాల్ సుశీల, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# లెనిన్ శత వర్ధంతి ముగింపు సభను జయప్రదం చేయండి

ప్రజా గొంతుక జనవరి 18 అశ్వరావుపేట నియోజకవర్గం



అశ్వారావుపేట మండలం కావడిగుండ్ల గ్రామంలో సిపిఐ యంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా ఆధ్వర్యంలో మహోపాధ్యాయుడు కామ్రేడ్ లెనిన్ శత వర్ధంతి ముగింపు సభ గోడ పోస్టర్లు ఆవిష్కరించిన మాస్ లైన్ పార్టీ జిల్లా నాయకులు కంగాల్ల కల్లయ్య,మండల కార్యదర్శి వాసం బుచ్చిరాజు. ఈ సందర్భంగా కామ్రేడ్ లెనిన్ శత వర్ధంతి సభను ఉద్దేశించి నాయకుల కంగాల కల్లయ్య,వాసం బుచ్చిరాజు మాట్లాడుతూ. ఈ నెల జనవరి 21 నా హైదరాబాద్ లో సుందరయ్య విజ్ఞాన కేంద్రం,బాగ్ లింగంపల్లి జరిగే మహోపాధ్యాయుడు కామ్రేడ్ లెనిన్ శత వర్ధంతి ముగింపు సభను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పి వై ఎల్ మండల అధ్యక్షుడు బాడిస లక్ష్మణ్ రావు,పార్టీ మండల నాయకులు కంగాల భూలక్ష్మి,గొంది లక్ష్మణ్ రావు పార్టీ గ్రామ కమిటీ కార్యదర్శి కంగాల కన్నయ్య,గ్రామ నాయకులు సన్యాసి దుర్గయ్య,తెల్లం సత్యం,కారం రాజు,వీరాస్వామి,మడకం జోగారావు మరియు మడకం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ హాస్పిటల్ లో దోపిడీని అరికట్టాలి

మిరియాల నాగరాజు,లి బీఎస్పీ జిల్లా ప్రధాన కార్యదర్శి.

ప్రజా గొంతుక ప్రతినిధి/ ఖమ్మం




ఖమ్మం పట్టణ కేంద్రంగా జరుగుతున్న ప్రైవేట్ ఆస్పత్రిలో ఫీజు దోపిడిని అరికట్టడంలో ప్రభుత్వ అధికారులు విఫలమయ్యారని బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మిర్యాల నాగరాజు అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఖమ్మం పట్టణానికి ఇతర జిల్లాల నుండి రోగులు వైద్యం నిమిత్తము ఆసుపత్రులకు వచ్చినప్పుడు ప్రైవేట్ యాజమాన్యాలు లక్షల రూపాయల్లో ఫీజులు వసూలు చేస్తున్నారని ప్రభుత్వ నియమ నిబంధనలకు విరుద్ధంగా పనిచేస్తున్నారని ఎక్కడ కూడా ప్రైవేట్ ఆస్పత్రులకు కనీసం పార్కింగ్ సరైన ల్యాబ్లు లేకుండా లక్షల రూపాయల్లో దండుకుంటున్నారని అంతర్ జిల్లాల నుంచి చిన్న రోగం వచ్చినా గాని పట్టణంలోనే ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకువచ్చి 60 %మరియు 40% అనే విధంగా రోగి దగ్గర నుంచి వసూలు చేస్తున్నారని అందువల్ల ఖమ్మం పట్టణంలోని సందుకు ప్రైవేట్ ఆస్పత్రులు వెలుతున్నాయని దీనిపైన జిల్లా అధికారులకు ఎటువంటి పర్యవేక్షణ లేదని అదేవిధంగా డెలివరీ ల పేర్లతో మరియు గర్భం గ్యారంటీ అంటూ అనేక డబ్బులను వసూలు చేస్తున్నారని ఇంత జరుగుతున్న డిఎంహెచ్ఓ పర్యవేక్షణ లేకపోవడం బాధాకరమని ఇదివరకు ముందు సిహెచ్సిలో పీహెచ్సీలో జిల్లా ప్రధాన ఆస్పత్రిలో అనేక డెలివరీలు జరిగాయని ఇప్పుడు డెలివరీ సంఖ్య తగ్గిందని వారన్నారు దీనిపైన కలెక్టర్ గారు స్పందించి ఫీజు దోపిడి అరికట్టి అదేవిధంగా ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు ఎక్కువ జరిగే విధంగా కృషి చేయాలని వారన్నారు ఈ కార్యక్రమంలో పల్లెపోగు విజయ్ కుమార్, గంధం వంశీ, బచ్చలకూరి బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ ఆస్పత్రులతో సమావేశం నిర్వహించిన..

ఆరోగ్య శాఖాధికారి, డా. జి. అన్నా ప్రసన్న కుమారి ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి:



గోదావరిఖని, మంథనిల లో ఉన్న ప్రైవేట్ ఆసుపత్రులకు శనివారం సమావేశం నిర్వహించి నిబంధనలపై తగిన ఆదేశాలు జారి చేయడమైనదని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి, డా. జి. అన్నా ప్రసన్న కుమారి అన్నారు. అదే విదంగా విడతల వారిగా జిల్లాలోని అన్ని ప్రైవేట్ ఆసుపత్రులకు సమావేశాలు నిర్వహించడం జరిగింది అని అన్నారు. డయాగ్నోస్టిక్స్, ల్యాబరెటరీస్ మరియు క్లినిక్స్ లకు తేది. 19-12.2024, డెంటల్ క్లినిక్స్ లకు తేది. 20.12.2024, పెద్దపల్లి, ధర్మారం మరియు సుల్తానాబాద్ లలో ఉన్న ప్రైవేట్ ఆసుపత్రులకు తేది. 21.12.2024 వ రోజున, సమావేశాలు నిర్వహిచామని అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ,, ఆయా కేంద్రాల నుంచి వెలువడే బయో మెడికల్ వ్యర్థాలను పద్ధతి ప్రకారం వేరు చేసి సంబందిత బయో మెడికల్ వ్యర్థాలను తీసుకెళ్ళే వాహనమునకు అందించాలి అని అన్నారు. ఈ వ్యర్థాలను సాధారణ చెత్తలో కలుపకూడదు చర్యలు తీసుకుంటాము అని అన్నారు. ధరల పట్టిక, బయో మెడికల్ వెస్ట్ మెనెజ్ మెంట్ సర్టిఫికేట్, రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ మరియు డాక్టర్స్ మరియు స్టాఫ్ వివరాల పట్టికను అందరికి కనపడేలా విదంగా ప్రదర్శించాలి అని అన్నారు. సంబందిత రిపోర్ట్స్ మరియు రిజిష్టర్స్ నిర్వహించాలి పారదర్శకత పాటిస్తూ ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలి అని మా కార్యాలయానికి సంబందించిన రిపోర్ట్స్ త్వరితగతిన పంపాలని ఆదేశించారు.

ప్రజా గొంతుక
ఆదివారం 19 జనవరి2025

# లక్ష డబ్బులు వేల గొంతుల ప్రదర్శన విజయవంతం చేయాలి

41 డివిజన్ మంద గిరి మాదిగ ప్రజా గొంతుక న్యూస్ /వరంగల్ జిల్లా ప్రతినిధి(నవీన్):




మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ గారి పిలుపుమేర ఫిబ్రవరి 7న జరుగు లక్ష డప్పులు వేల గొంతు గల ప్రదర్శనకు కిలో వరంగల్ పెద్ద ఊరుసు గ్రామంలో ఎమ్మార్పీఎస్,ఎం ఎస్ పి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట రాజు మాదిగ ఆధ్వర్యంలోప్రచారం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మంద గిరి గ్రామ కుల పెద్దలు పాల్గొనడం జరిగింది.మందా బాబురావు మాదిగ పోలేపాక జనార్ధన్ మాదిగ మైదాన్ సుదర్శన్. కలకోట్ల యాకూబ్ మాదిగ గద్దల కుమార్ మాదిగ కలకోట్ల కోరనేయులు మాదిగ పోలేపాక ఎల్లయ్య మాదిగ ఈదుల బిక్షపతి మాదిగ మంద మల్లికార్జున్ మాదిగ గబ్బెట పొందాలు మాదిగ తదితరులు పాల్గొన్నారు



# పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీను

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి) షేక్ షాకీర్: నాగార్జునసాగర్ నియోజకవర్గం: జనవరి: 18

నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గం అనుముల మండలం పంగవానికుంట గ్రామ వాస్తవ్యులు పెరిక నాగరాజు యొక్క పుట్టినరోజు వేడుకలు కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు కొండవీటి శ్రీను ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీను , కేతపల్లి మురళి,కాంగ్రెస్ పార్టీ లీడర్ విశ్వనాధుల సైదాచారి, చేగొండి రవి యాదవ్, (జిమ్)పండు,షేక్ షాకీర్, షేక్ అర్మాన్ బాబా,దుబ్బ రాంబాబు, ఎడవల్లి సంతోష్,మధు చారీ,ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆకారం నరేష్, పాల్గొన్నారు



# ఐఎన్టియుసి ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ జన్మదిన వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్

ఐఎన్టియుసి ఆధ్వర్యంలో చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు జన్మదిన వేడుకలు నిర్వహించడం జరిగినది. ఐఎన్టియుసి ఆధ్వర్యంలో వెన్ రెడ్డి రాజు ని ఐఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోయ రామ్ చందర్ శాలువా కప్పి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలపడం జరిగినది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్ ఐఎన్టియుసి యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి చామకూర రాజయ్య ఐఎన్టియుసి బ్లాక్ అధ్యక్షులు కంచర్ల జంగయ్య ఐఎన్టియుసి చౌటుప్పల్ మండల ప్రధాన కార్యదర్శి మహమ్మద్ చాంద్ పాషా చౌటుప్పల్ ఐఎన్టియుసి చౌటుప్పల్ మున్సిపాలిటీ అధ్యక్షులు ముత్యాల గణేష్ పాల్గొనడం జరిగినది.

# అర్హులైన నిరుపేదలందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలి

ఎమ్మార్వో గారికీ వినతిపత్రం అఖిల పక్ష నాయకుల డిమాండ్. ప్రజా గొంతుక ప్రతినిధి/ ఖమ్మం



ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలంలో ఉన్న వివిధ గ్రామాల ప్రజలు నిరుపేదలుగా చాలామంది ఉన్నారు, కొత్తగా పెళ్లిళ్లు అయి, పిల్లలు ఉండి , సొంత కుటుంబంగా జీవనం పొందుతున్నారు, అలాగే కొన్ని రోజుల క్రితం జరిపిన సామాజిక, ఆర్థిక, విద్య, రాజకీయ, కులగనన సర్వేలో ఎన్యూమరేషన్ బ్లాక్, లో కుటుంబాలుగా విడివిడిగా, ఇండ్లను వేరుచేసి, సర్వే చేసినారు, ఆ సర్వేలో రేషన్ కార్డు చాలామంది ప్రజలు తెలిపినారు, అలాగే ప్రజా పాలన లో, మరియు గత ప్రభుత్వంలో కూడా దరఖాస్తు చేసి ఉన్నారు, పై అధికారుల ద్వారా వచ్చిన లిస్టులో, కొందరి మాత్రమే వచ్చి, రేషన్ కార్డుకు అర్హులై ఉన్న వారి పేర్లు కొందరివి రాలేదు, దీని ద్వారా ప్రభుత్వం అందించే ప్రతి పథకం కు, రేషన్ కార్డు ప్రామాణికం అని తెలపడంతో, రేషన్ కార్డు లిస్టులో పేరులేని అర్హులై వున్నా, వారు నష్టపోతారు, కావున కలెక్టర్ గారు, మరియు మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి గారు, తక్షణమే స్పందించి, గ్రామ సభలు ప్రారంభం కాకమునుపే, రేషన్ కార్డు లిస్టులో పేర్లు రానివారి నుండి దరఖాస్తులు స్వీకరించి, గ్రామ సభలలో వీటిపై కూడా విచారణ చేసి అందరితోపాటు గా,రేషన్ కార్డు ఇవ్వాలని, లేని పక్షం లో, ప్రభుత్వం చేసే తప్పిదలను,ప్రజల కు, తెలిపి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో, అధికార పార్టీ తగిన గుణపాఠం ప్రజలే చెపుతారని తెలుపుతూ,తిరుమలాయపాలెం మండల%శీ% లోని బి ఎస్.పి, సిపిఎం, డి.ఎస్.పి పార్టీల ఆధ్వర్యంలో ఎమ్మార్వో గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగి%శీ% ది.ఈ యొక్క కార్యక్రమంలో, బి.ఆర్.ఎస్. మండల నాయకులు,గంట కృష్ణ, గుగ్గిళ్ళ అశోక్, మండల సంయుక్త కార్యదర్శి పోలెపొంగు వెంకటేశ్వర్లు, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి, కొమ్ము శ్రీను, జిల్లా నాయకులు ఎర్ర శ్రీకాంత్ ఎర్ర శ్రీకాంత్, డివైఎఫ్ఐ మండల కార్యదర్శి,దాసరిమహేందర్,నెర్సుల వెంకటేష్, బి.ఎస్.పి జిల్లా నాయకులు ఎన్నబోయిన రమేష్,పాలేరు అసెంబ్లీ అధ్యక్షులు, మట్టే నాగేశ్వరరావు, పాలేరు అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి, కొమ్ము పూలే,డివిజన్ నాయకులు, పోలెపొంగు మల్సూర్, డి.ఎస్.పి మండల్ నాయకులు నేలమర్రి సురేష్ మహారాజ్, పల్లెల లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

# లక్ష డబ్బులు వేల గొంతుల ప్రదర్శన

41వ డివిజన్ నవీన్ మాదిగ
ప్రజా గొంతుక న్యూస్ /వరంగల్ జిల్లా ప్రతినిధి(నవీన్):



మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ గారి పిలుపుమేర ఫిబ్రవరి 7న జరుగు లక్ష డప్పులు వేల గొంతు గల ప్రదర్శనకు కిలో వరంగల్ పెద్ద ఊరుసు గ్రామంలో ఎమ్మార్పీఎస్,ఎం ఎస్ పి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట రాజు మాదిగ ఆధ్వర్యంలోప్రచారం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో వృషా గ్రామ కుల పెద్దలు పాల్గొనడం జరిగింది మందా బాబురావు మాదిగ పోలేపాక జనార్ధన్ మాదిగ మైదాన్ సుదర్శన్. కలకోట్ల యాకూబ్ మాదిగ గద్దల కుమార్ మాదిగ కలకోట్ల కోరనేయులు మాదిగ పోలేపాక ఎల్లయ్య మాదిగ ఈదుల బిక్షపతి మాదిగ మంద మల్లికార్జున్ మాదిగ గబ్బెట పొందాలు మాదిగ తదితరులు పాల్గొన్నారు

# తెలుగువారి గుండెల్లో చెరగని ముద్ర వేసిన నందమూరి తారక రామారావు




శేరిలింగంపల్లి ప్రతినిది, జనవరి 18 (ప్రజాగొంతుక): మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డా. నందమూరి తారక రామారావు 29 వ వర్ధంతి సందర్భంగా మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ శనివారం డివిజన్ పరిధిలోని జయప్రకాష్ నారాయణ నగర్ కాలనీలో స్థానికులతో కలిసి ఎన్టీఆర్ విగ్రహానికి కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ తెలుగువారి గుండెల్లో చెరగని ముద్ర చిరస్థాయిగా వేసుకున్న నాయకుడు అని అన్నారు. విశ్వవిఖ్యాత, నటసార్వభౌమ, నటరత్న, పద్మ శ్రీ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డా. నందమూరి తారక రామారావు అన్న అనే పదానికి మారుపేరు అని, సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు అని భావించి ప్రజా సంక్షేమానికి సరికొత్త అర్థం చెప్పిన మహానుభావుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కృష్ణం రాజు, జనార్ధన్ రావు,బలరాం, ఎస్ ఆర్ వెంకటేశ్వరావు, సూర్యదేవర శ్రీనివాస్, చిలుకూరి శ్రీనివాస్, రమేష్ , నరేంద్ర ,కిరణ్, జితేంద్ర, బాబు రెడ్డి, రవి రెడ్డి, జగదీష్ రెడ్డి, రామారావు, నందమూరి అభిమానులు ,శ్రేయభిలాషులు, మిత్రులు, నాయకులు,కార్యకర్తలు ,కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు

# ఇకనైనా జనజీవనం లో కి రండి.ఎస్పి రోహిత్ రాజు





ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం ఇప్పటికైనా మావోయిస్టులు జనజీవన స్రవంతిలోకి రావాలని ఎస్పి రోహిత్ రాజు పిలుపునిచ్చారు. చర్ల లొని పోలీస్ స్టేషన్లో శనివారం లొంగిపోయిన మాజీ దళ సభ్యులు, మావోయిస్టు ల కుటుంబ సభ్యులతో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనలో ఆయన పాల్గొని ప్రసంగించారు. సరిహద్దులో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులను నేపథ్యంలోనైనా మావోయిస్టులు జనజీవన స్రవంతిలోకి వచ్చేయాలన్నారు. తుపాకీలు వీడి బయటకు వచ్చిన మావోయిస్టులకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తుందని తద్వారా భవిష్యత్తు జీవనానికి బాటలు వేసుకోవాలని సూచించారు. లొంగి పోయిన మావోయిస్టులు అడవి లో ఉన్న సహచరులకు అలా అభివృద్ధి పదంలో ఉన్నామో చెప్పాలన్నారు. బయటకు వచ్చినవారు తమ కొత్త జీవితంలో ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని అడవిలో ఉన్న మావోయిస్టులకు వివరించాలన్నారు.చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే సహించేది లేదని హెచ్చరించారు. మావోయిస్టుల తమ సిద్ధాంతాలతో సాధించేదేమీ లేదని అన్నారు. అడవి బాట వీడి వచ్చే మావోయిస్టులు కోసం ప్రభుత్వం పరిహారంతో పాటు అన్ని సౌకర్యాలను కల్పిస్తుందని అన్నారు.ఈ సందర్భంగా మాజీ దళ సభ్యులు,కుటుంబ సభ్యులకు నిత్యవసరాలు, దుస్తులు పంపిణీ చేశారు. ఓ.ఎస్.డి పరితోష్ పంకజ్, ఏ ఎస్పి విక్రాంత్ కుమార్ సింగ్, సి ఐ లు రాజు వర్మ ,అశోక్, ఎస్సై నర్సిరెడ్డి పాల్గొన్నారు.



# రాజ్యాంగాన్ని మార్చాలని బిజెపి కుట్ర

ప్రజా గొంతుక/చేర్యాలరాజ్యాంగాన్ని మార్చాలని కుట్ర చేస్తున్న బిజెపికి గుణపాఠం తప్పదని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు హనుమంతరావు, జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి లు అన్నారు. చేర్యాలలో శనివారం సంవిధాన్ బచావో రాష్ట్రీయ పాదయాత్ర ర్యాలీని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక గాంధీ సెంటర్ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు నిర్వహించి అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి పాలాభిషేకం చేసిన సందర్భంగా వారు మాట్లాడారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని మార్చాలని బిజెపి ప్రభుత్వం కుట్ర చేస్తుందని అందుకు అమిత్ షా వ్యవహరించిన తీరే నిదర్శనం అని అన్నారు. రాజ్యాంగాన్ని విస్మరిస్తున్న బిజెపి ప్రభుత్వానికి రానున్న రోజుల్లో ప్రజలే గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. భవిష్యత్తులో రాహుల్ గాంధీ అధ్యక్షతన రాజ్యాంగ పరిరక్షణ కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నల్లనాగుల శ్వేత వెంకన్న, బచ్చన్నపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నుకల బాల్రెడ్డి, బచ్చన్నపేట యూత్ అధ్యక్షుడు ఎద్దు హరీష్, చేర్యాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శిల్పారామంలో అలరించిన నృత్య ప్రదర్శనలు



శేరిలింగంపల్లి ప్రతినిది, జనవరి 18 (ప్రజాగొంతుక): మాదాపూర్ శిల్పారామంలో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా నిర్మల ప్రభాకర్ , డైరెక్టర్ కనక దుర్గ నృత్య విభావరి, పాలక మండలి పొట్టి శ్రీ రాములు తెలుగు విశ్వవిద్యాలయం శిష్య బృందం భరతనాట్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. శ్లోకం, వినాయక స్తోత్రం, లింగాష్టకం, అన్నమాచార్య కీర్తన, అలరులు కురియగా, శబ్దం, ఘంటము పూయరుగా, జతిస్వరం, అయిగిరినందిని అంశాలను సంహిత, సహస్ర, పూర్వి, రితిక, దిత్య, ఆధ్య, కనిష్క, నికిత, నక్షత్ర, ఆరోహి, కృతిక మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు. ప్రముఖ నాట్య గురువు ఓలేటి రంగమని, నిర్మల విశ్వేశ్వర రావు, జి వెంకట్ రెడ్డి, జి వి ఆర్ ఫౌండేషన్ చైర్మన్, డాక్టర్ కుసుమ భోగరాజు , కుసుమ కమలరత్నం మెమోరియల్ ట్రస్ట్ వారు అతిధులుగా విచ్చేసి కళాకారులను అభినందించారు.



# ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేదలకు అందించడమే ప్రభుత్వ ధ్యేయం..

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి:పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఆర్. కే గార్డెన్స్ లో శనివారం పెద్దపల్లి నియోజకవర్గనికి సంబంధించిన 368 మంది లబ్దిదారులకు (?1,012,7500 /- )1 కోటి 12 లక్షల 7 వేల 500 /- రూపాయల విలువ గల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను స్థానిక నాయకులతో కలిసి పంపిణీ చేసిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు ఈ సందర్భంగా మాట్లాడుతూ...తాను గెలిచిన సంవత్సరం కాలంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో పెద్దపల్లి నియోజకవర్గానికి దాదాపు 1000 కోట్ల రూపాయల అభివృద్ధి పనులు మంజూరు చేయడం ఆనందదాయకమైన అంశం అని ప్రజల దీవెనలతో గెలిచిన తాను ప్రతిక్షణం ప్రజల సంక్షేమం కోసమే పని చేస్తున్నానని నియోజకవర్గంలో ఎక్కడ అవినీతి లేకుండా పాలన సాగిస్తున్నారని, గత ప్రభుత్వంలో జరిగిన అవినీతి తన సమయంలో ఎక్కడ జరగదని ఉదాహరణ ధాన్యం కటింగ్ లేకుండా కొనుగోలు చేయడం జరిగిందని ఇసుక మాఫియా మట్టి మాఫీయా లేకుండా తాను నిక్కచ్చిగా ప్రజలకు ఉచితంగా పంపిణీ సాగిస్తున్నానని మనకు ముఖ్యంగా జిల్లా కేంద్రానికి బస్ డిపో మంజూరు మన ప్రాంతానికి బస్సు సౌకర్యం అన్ని గ్రామాలకు కలుగుతుందని ఆయన పేర్కొన్నారు. సంవత్సరం కాలంలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మన నియోజకవర్గానికి కనివిని ఎరుగని రీతిలో అభివృద్ధి పనులు మంజూరు చేశారని రానున్న కాలంలో గ్రామాల అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తానని ప్రజలు సైతం తన వెంట ఉన్నంతకాలం తాను నిజాయితీగా పాలన సాగిస్తానని సందర్భంగా పేర్కొన్నారు. ఇంటి స్థలం ఉన్న ప్రతి నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో ఎలాంటి అవకతవకలు జరగకుండా పారదర్శకంగా ఎంపిక చేయాలని అధికారులకు సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి అర్హులైన నిరు పేదలందరికీ రేషన్ కార్డు అందించే విధంగా ప్రభుత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా గ్రంధాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, పెద్దపల్లి మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప, తహసీల్దార్ రాజ్ కుమార్,నూగిళ్ల మల్లయ్య,సయ్యద్ మస్రత్,మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, కడర్ల శ్రీనివాస్,సమా రాజేశ్వర్ రెడ్డి, సందనావేణి రాజేందర్, చిలుక సతీష్, భూతగడ్డ సంపత్, ధరవేనా నర్సింగ్ యాదవ్, కూర మల్లరెడ్డి కొమ్ము పోచలు,తులా మనోహర్ రావు పట్టణ కౌన్సిలర్లు మరియు నియోజకవర్గ స్థాయి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, సీ.ఎం.ఆర్.ఎఫ్ లబ్ధిదారులు మరియు మాజీ సర్పంచులు , ఎంపీటీసీలు, మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.






# నేరాల నియంత్రణలో సాంకేతిక అవసరాన్ని ప్రజలు గుర్తించి వినియోగించుకోవాలి..

## పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్ ఐపిఎస్.,

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి:రామగుండం పోలీస్ కమీషనర్ కార్యాలయంలో ప్రెస్ మీట్ సందర్భంగా శనివారం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్ ఐపిఎస్., మాట్లాడుతూ,, ఇటీవల కాలంలో ఇంటి దొంగతనాలు పెరుగుతున్న నేపథ్యంలో ఇలాంటి లాక్స్ వినియోగించుకోవడం ద్వారా చోరీలను అదుపుచేయవచ్చని రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్., ఐజి పేర్కొన్నారు.ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం విరివిగా అందుబాటులో ఉంది. చిన్న చిన్న వస్తువుల నుంచి పెద్ద వాటివరకు ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రికల్ డివైస్ పైనే ఆధారపడి ఉంటున్నాం. అనునిత్యం మన జీవన విధానంలో టెక్నాలజీ ఒక భాగంగా ఉంటుంది. సైరన్ అలారాలు మీ ఇంటిలోనికి ఎవరైనా చొరబడటానికి ప్రయత్నించినట్లయితే వారి ప్రయత్నంను ఆపే ఒక సమర్థవంతమైన నిరోధకం. అట్టి అలారం శబ్దం రావడం వలన చుట్టూ ప్రక్కల వారిని కూడా అలర్ట్ చేస్తుంది. తద్వారా దొంగతనం చేయడానికి వచ్చిన వ్యక్తి భయపడి తన ప్రయత్నం విరమించు కుంటాడు. నేరాల నియంత్రణలో సాంకేతికత అవసరాన్ని ప్రజలు గుర్తించి వినియోగించుకోవాలి. ఇంటికి తాళాలు వేసి బయటకు, ఊర్లకు వెళ్లే వారంతా ఏంటి తెఫ్ట్ అలారమ్ లాక్ ఫర్ హోమ్స్ , మాగ్నేటిక్ ఏంటి తెఫ్ట్ అలారమ్ ఆన్ డోర్స్ అండ్ విండోస్ పరికరాల సేవలను ఉపయోగించుకోవాలి. తద్వారా చోరీలకు పాల్పడే నిందితుల ప్రయత్నం ను విరామించుకొనేలా ఆకస్మికంగా వాటి నుండి వచ్చే అలారం శబ్దంతో భయం కలిగేలా చేయడం జరుగుతుంది అన్నారు. డోర్ అలారాలు చాలా ప్రభావవంతమైన గృహ భద్రతా పరికరాలు, ఎవరైనా మీ ఇంటి తలుపులు తెరిస్తే లేదా తెరవడానికి ప్రయత్నించినప్పుడు అలారం సౌండ్ తో హెచ్చరిస్తాయి. మీరు మీ ఇంటిలోని అన్ని డోర్లకు (గ్యారేజ్ డోర్స్, సైడ్ మరియు బ్యాక్ డోర్స్, గ్లాస్ గార్డెన్ డోర్స్, సెల్లార్ డోర్స్, సేఫ్ డోర్స్, కార్యాలయాలు, గిడ్డంగులు మరియు కర్మాగారాలు వంటి పారిశ్రామిక ప్రాంతాలు, నివాస గృహాలు మరియు గ్యారేజీలు, దుకాణాలు, రెస్టారెంట్లు మరియు హోటళ్లతో సహా వాణిజ్య ప్రాంగణాలు, ఏదైనా నిల్వ ఉంచే సౌకర్యాలు ఉన్న ప్రాంతం లో మొదలైనవి) డోర్, విండో అలారాలను అటాచ్ చేసుకోవచ్చు. అదేవిదంగా మీ ఇంటి చుట్టూ ఉన్న గ్రౌండ్ ఫ్లోర్ కిటికీలపై విండో అలారాలు చాలా ఉపయోగకరంగా ఉంటాయి. ఈ అలారం సెక్యూరిటీ గ్యాడ్జెట్ అలారం సిస్టమ్, బజర్, బ్యాటరి లు లభిస్తాయి. దీనిని ఎలా ఉపయోగించాలి అనేది సొంతంగా యూట్యూబ్‌లో వీడియోలు చూసి తెలుసుకోవచ్చు అన్నారు. దీని బజర్ ఏకంగా 105 నుండి 110 వరకు డీబీతో మోగుతుంది. చాలా దూరం వరకు ఈ సౌండ్ స్పష్టంగా వినిపిస్తుంది. దీంతో ఎవరైనా లాక్ ,డోర్,విండో తెరిచే ప్రయత్నం చేస్తే వెంటనే అక్కడి నుంచి పారిపోయే పరిస్థితి ఉంటుంది. అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ వంటి తదితర ఈ కామర్స్ సైట్స్‌లో ఈ యాంటీ థెఫ్ట్ అలారంలు అందుబాటులో ఉన్నాయి. ధర విషయానికొస్తే కంపెనీ బట్టి రూ. 300 నుంచి రూ. 500లో ఈ గ్యాడ్జెట్స్ అందుబాటులో ఉన్నాయి.ఈ మీడియా సమావేశంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి. రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, సిసిఆర్ బి ఇన్స్పెక్టర్ సతీష్, ఆర్ఐ దామోదర్, పాల్గొన్నారు.







# అభివృద్ధి పనులను పరిశీలించిన..

## ఎమ్మెల్యే విజయరమణా రావు

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :పెద్దపల్లి పట్టణం లో అభివృద్ధిలో భాగంగా టి యు ఎఫ్ ఐ డి సి,నిధుల ద్వార చాకలి ఐలమ్మ విగ్రహం నుండి జెండాచౌరస్తా వరకు జెండా చౌరస్తా నుండి సుభాష్ నగర్ చౌరస్తా వరకు జరుగుతున్న పనులను శనివారం పరిశీలించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావుఈసందర్భంగా మాట్లాడుతూ..పెద్దపల్లి పట్టణంలోని అన్ని వార్డులు అభివృద్ధి చేసుకోవడం జరుగుతుంది అని పనులలో నాణ్యత పాటించాలని ఎక్కడ కూడా పొరపాట్లు లేకుండా చూడాలని గుత్తేదారులను ఆదేశించారు పెద్దపల్లి పట్టణ అభివృద్ధికి సహకరిస్తున్న పట్టణ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మున్సిపల్ నూతన కార్యాలయాన్ని అకస్మికంగా పరిశీలించారు. ఎమ్మెల్యేని ఇటీవల గ్రూప్ 4 ద్వారా వచ్చినటువంటి ఉద్యోగులు పూల బొకేతో ఎమ్మెల్యే ని సన్మానించారు, ఎమ్మెల్యే వారితో మాట్లాడుతూ, ఉద్యోగ కర్తవ్యం సక్రమంగా నిర్వహిస్తూ పెద్దపల్లి పట్టణానికి మంచి పేరు తేవాలని అన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్,ఏసీపీ గజ్జి,కృష్ణ, సిఐ ప్రవీణ్,ఎస్ ఐ లక్ష్మణరావు, కౌన్సిలర్లు నూగిల్ల మల్లయ్య, భూత గడ్డ సంపత్,పాగాల సోనీ శ్రీకాంత్,తుముల సుభాష్,తాదూరి పుష్పకళా శ్రీమాన్,పైడ పద్మ రవి,బొంకురి భాగ్యలక్ష్మి సన్నీ,మున్సిపల్ మేనేజర్ శివప్రసాద్,ఏఈ సతీష్, టౌన్ ప్లానింగ్ అధికారి వినయ్ మున్సిపల్ సిబ్బంది మరియు పట్టణ ప్రజలు పాల్గొన్నారు.






# రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన సదస్సు

ప్రజా గొంతుక పెద్దపల్లిప్రతినిధి: పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో రోడ్డు భద్రతా నియమ నిబంధనలపై విద్యార్థిని విద్యార్థులకు అవగాహన సదస్సు శనివారం నిర్వహించారు, దీనిలో భాగంగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పెద్దపల్లి ట్రాఫిక్ సిఐ అనిల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,, వాహనాలు నడిపే విద్యార్థులు 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ బాధ్యతగా డ్రైవింగ్ లైసెన్స్ తీసుకోవాలని, టూవీలర్ నడిపేటప్పుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలని వాహనాలు రిజిస్ట్రేషన్ పేపర్లు, ఇన్సూరెన్స్ పేపర్లు తప్పకుండా ఉండాలని ట్రిపుల్ రైడ్ చేయకూడదని రాంగ్ రూట్లో ప్రయాణం చేయకూడదని ట్రాఫిక్ సిగ్నల్స్ జంప్ చేసి ప్రయాణం చేయకూడదని, ట్రాఫిక్ సిగ్నల్స్ అనుసరిస్తూ ట్రాఫిక్ నియమ నిబంధనలకు అనుగుణంగా ప్రయాణం చేయాలని సూచించారు. అదేవిధంగా మద్యం తాగి వాహనాలు నడపరాదని అతివేగంగా వాహనాలు నడపకూడదని వాహనాలు ఓవర్టేక్ చేసేటప్పుడు పలు జాగ్రత్తలు తీసుకోవాలని స్పీడ్ బ్రేకర్స్ జీబ్రా క్రాసింగ్ పాదాచారులను గమనిస్తూ అదే విధంగా జాగ్రత్తగా రోడ్డుపై వాహనాలు నడపాలని సూచించారు. 2024 సంవత్సరంలో అజాగ్రత్తగా వాహనాలు నడపడం వల్ల నాలుగు లక్షల మంది ప్రమాదానికి గురయ్యారని దాదాపు లక్ష 70 వేల మంది చనిపోయారని దీని వల్ల వారి కుటుంబం రోడ్డున పడ్డాయని తెలియజేయడం జరిగింది. అదేవిధంగా విద్యార్థిని విద్యార్థులు రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ తమ తోటి మిత్రులకు, బంధువులకు సమాజంలో ప్రతి ఒక్కరికి తమ వంతు బాధ్యతగా రోడ్డు భద్రత నియమాలను తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ, కళాశాల కరెస్పాండెంట్ అల్లెంకి శ్రీనివాస్, ప్రిన్సిపల్ జే .రవీందర్ మరియు అధ్యాపకులు పాల్గొన్నారు.

